One more point before I actually close I am not going into other political aspects but only about the aspect which concerns the nation as well as the society and the State That is about the growth of this population which is going enormously Whatever we achieve in the direction of economic growth is being devoured by the growth of the population So, there is a great awakening on the part of the Government here as well as the Centre and a serious campaign is being carried on to arrest this growth of population and have stopped this growth to a certain extent But in the Review of the State Plan and Economic Trends, it is mentioned here that in the decade 1951-61, the growth was only 15 7% when there were no Family Planning schemes conducted by the States on a massive scale In the decade 1961–1971 when we are carrying on massive Family Planning Campaign to arrest the growth of population it has actually resulted in a growth of 20 6% This is a paradox which I am not able to understand When there were no efforts actually to arrest the growth of population, the growth rate was only 15 but when there are serious efforts made and serious campaign carried on to arrest the growth, the growth rate has risen to 20 6 It is a serious anamoly I request the Hon Finance Minister to take it very seriously and see that the campaigns we are carrying are really effective in arresting the growth of population Otherwise we will not be able to carry on and we will have to face serious economic problems in the country

(Bell)

Then this Panchayatiraj system Various contradictory statements emanated from the Minister and people There are several dissenting notes Some say it is bad and some say it is good But I will make myself clear This morning the Panchayatraj Minister also was telling that there were serious lapses and serious complaints against the Panchayatraj institutions and all that But, I should say that these are the basic democracy in the villages, in the rural parts which are carrying the government nearer to the people And the people are feeling that they are actually participating in this government and they are developing a sense of participation and sense of fulfilment also Some people say that they are not behaving properly and all that For that matter we can also question the Ministry here Are these people behaving allright here ? Are they paragons of virtue ? There might be some weaknesses Simply because some complaints are there and some legislators say that it is bad, it should not be taken that way Somebody suggested direct elections Somebody suggested indirect election Whatever it is, nobody is against

any type of election Before you embark upon any system of election, why should you say that the present system is bad? Then why not the Prime Minister be elected on the direct franchise, why not the Chief Minister be elected on thedirect franchise, why should it be responsible to the legislature? Suppose

(Bell)

Mr Deputy Speaker —I cannot give you more time I have given sufficient time

Sri R Rajagopala Reddy —I am going to the next point Thank you very much, Sir I am grateful for the time given to me And request the hon Finance Minister to take stock of the malady in our economic situation very bad situation actually, indebtedness is growing very largely and it is appalling And public debt and our loans to the Government of India are to the order of Rs 700 to 800 crores With all this, we are not able to make any progress We are actually aspiring to reach the target set before us I am afraid we will not be able to achieve it unless we arrest this growth in population Not only that, we must reverse the trends that are already there in the government which are in built, which have come over the years We cannot correct them in one or two years In the long run we have to wipe them So, I request the Hon Finance Minister to take stock of all these things I express my thanks to the Hon Deputy Speaker for giving me this opportunity

Mr. Deputy Speaker:—Before I call the next Member, I would request the House to co-operate with me in making their speeches confining to the time given to them

శ్రీ సోన ప్రభాకరరావు —అధ్యక్ష, పిలిచినందుకు ధన్యవాదాలు తొందరగా ముగించమన్నందుకు అంతకంటె ధన్యవాదాలు చెప్పవలసిన విషయాలు ఎన్నో ఉన్నా వీలైనంతవరకు కుదిస్తాను ఈ చర్చ సందర్భంలో ఒక విషయం చెప్పవలసి ఉంది 1969 నుంచి జరిగిన సంఘటనలు ఒక పీడకలగా గడచిపోయాయి ఆంధ్రరాష్ట్రంలో మరల ప్రశాంతవాతావరణం ఏర్పడిందని అందరం సంతోషిస్తున్నాము ఈ సభాముఖంలోకూడా చాలామంది సభ్యులు ఈ ప్రశాంత వాతావరణాన్ని అభినందిస్తూ మాట్లాడారు కాని మధ్యమధ్య సూటిపోటి మాటలు ఉండడంవల్ల దానిని గురించి బాధపడవలసివస్తున్నది ఒకప్రక్క సమైక్యత కాపాడాలని చెబుతూ దానికి విఘాతం కలిగించే మాటలుచెప్పడం చాలా దురదృష్టకరమని చెప్పాలి ఈ వాతావరణాన్ని పెంపొందించేపద్ధతిలో మాట్లాడితే బాగుంటుంది దీనికి విఘాతం కలిగించే మాటలు మాట్లాడకుండా ఉంటే బాగుంటుంది

(Sri K Ramanadham in the Chair)

పురుషోత్తమరావుగారు నిన్న కొన్ని విషయాలు సభాదృష్టికి తెచ్చారు. బడ్జెటులనేది టెక్నికల్ సబ్జెక్టు చాలామందికి నాకుకూడా, ఎక్కువగా లోతు తెలుసుకోడానికి సావకాశం లేని కాంప్లికేటెడ్ సబ్జెక్టు అంతెలు చూచి వాటి పర్పోట్ తెలుసుకోకుండా త్వరపడి ఎదైనా చెబితే ప్రజలలో పొరపాటు అర్థానికి దారితీసినవారం అవుతాము

మనకు తెలియకపోతె తెలిసినవారిని కనుక్కుని మాట్లాడితే మంచిది పురుషోత్తమ రావుగారు ఒక విషయం చెప్పారు క్లోజింగ్ బాలెన్స్‌లో ఎ జి గారు చెప్పినదానికి మన ప్రభుత్వం చెప్పినదానికి తేడా వుందని చెప్పారు అందువల్ల ప్రభుత్వం లెక్కలన్నీ తప్పుడు లెక్కలని చెప్పడానికి ప్రయత్నం చేసారు అలాగే 40 కోట్ల రూపాయిల డిఫిసెట్ బాలెన్స్ చూపిస్తూ తెలంగాణామీద డిఫిసిట్ చూపించారు. తెలంగాణాకు సర్‌ప్లస్ చూపించవలసిన అవసరం ఉన్నప్పుడు మొత్తం 40 కోట్లు ఆంధ్రప్రాంతానికి సంబంధించినవి, తెలంగాణాప్రాంతంపై రుద్దటానికి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు మనం రిజర్వుబ్యాంకునుంచి ఓవర్ డ్రాఫ్టు తెస్తున్నాం 70 కోట్లో 100 కోట్లో తెచ్చాము అనుకోండి కొంత రీపే చేస్తాం మిగిలింది రీపే చేయవలసి ఉంటుంది రిజర్వ్ బాంకునుంచి ఓవర్ డ్రాఫ్టు తెచ్చినప్పుడు ఎ జి క్రెడిట్ వైపు చూపిస్తారు మరల రీపే చేస్తున్నప్పుడు డెబిట్‌లో చూపిస్తారు 40 కోట్లు చెల్లించవలసివుంటే ఎ జి 40 కోట్లు మొదట రిసీట్ క్రింద చూపిస్తాడు చెల్లించవలసిన అవసరం ఉందికనుక డెబిట్ క్రింద చూపిస్తాడు దీనిని మనస్సులో పెట్టుకోకుండా రెండు క్లోజింగ్ బాలెన్సులు రెండు ఓపెనింగ్ బ్యాలెన్సులు ఉన్నాయి అనుకోడం పొరపాటు ఇక తెలంగాణాకు సర్‌ప్లస్ బడ్జెటు చూపించేబదులు డిఫిసిట్ చూపించారనేది ఇప్పుడు బడ్జెటులో చూపించేవి అంచనాలు మాత్రమే అంచనా ప్రకారం 40 కోట్లు డిఫిసిట్ అన్నప్పుడు వారి కోరికపైనే ఆంధ్రకు తెలంగాణాకు సపరేట్ బడ్జెటు చూపించవలసివచ్చినప్పుడు రెండుప్రాంతాలకు సూత్రప్రాయంగా 2 1 అన్నప్పుడు డిఫిసెట్‌నుకూడా అట్లాగే చూపించడం సంభవిస్తుంది యాక్చువల్‌గా ఏమి జరుగుతుందనేది తరువాత వస్తుంది యాక్చువల్‌గా ఏమి జరిగింది అనే విషయమై 1970-71 లెక్కలు ఇప్పుడు తయారై ఉంటాయి 1971-72 లెక్కలు కూడా ఇంకా తేలి ఉండవు ఈ సంవత్సరానికి సంబంధించి ఆంధ్రకు కాని తెలంగాణాకుకాని సర్‌ప్లస్ ఉందా లేదా అనేది ఇంకా రెండు సంవత్సరాలకు యాక్చువల్ లెక్కలు వేస్తేనేకాని తేలవు యాక్చువల్ బడ్జెటు అంచనాలకు ఎప్పుడూ తేడా ఉంటుంది ఆంధ్రప్రాంతం అవసరాలకు తెలంగాణా ప్రాంతంపై డిఫిసిట్ రుద్దుతున్నారని చెప్పడం సరైనది కాదు నేను సభ్యులందరిని కోరేది ఏమిటంటే— జరిగిన పీడకల మరచిపోయి ప్రశాంత వాతావరణం ఏర్పాటుచేసి సమైక్యతను కాపాడే ప్రయత్నం చేయాలి కొంతమంది మంత్రులు టి పి యస్ లోనుంచి వచ్చి మంత్రులైనారు. ఈ రోజున వారు మరొకవిధంగా మాట్లాడుతున్నారని చెబుతున్నారు మనం ప్రజాస్వామికమీద నమ్మకం ఉన్నవారం హిస్టారికల్ బిజెక్షియల్ అని ఒక సభ్యుడు చెప్పాడు దీనిని బిజెక్షియల్‌గా ప్రజలు తలచినట్లయితే మొన్నజరిగిన ఎన్నికలలో టి పి యస్ పేరుతో పోటీచేసినవారు గెలిచి ఉండవలసింది బిజెక్షి చేసారని చెప్పబడేవారు ఓడిపోయి ఉండవలసింది ప్రజల తీర్పుమాత్రం అట్లాలేదు అందువల్ల హిస్టారికల్ బిజెక్షియల్ అన్నమాట తొందరపాటుతో అన్నమాట అని మనవిచేస్తున్నాను బడ్జెటుకు సంబంధించి ఎక్కువ విషయాలు చెప్పే సమయంలేదు కాని ఒకవిషయంచెప్పి ముగిస్తాను బడ్జెటుపై చాలా టెక్నిక్‌గా చాలాక్షుణ్ణంగా చెప్పిన పెద్దలు యిరువైపులా ఉన్నారు ఒకటిమాత్రం కనిపిస్తున్నది మొదటి పంచవర్ష

ప్రణాళికనుంచి ఈరోజువరకు ఈ దేశంలో పెరుగుతున్న ఖర్చు దానిద్వారా ఉత్పన్నం అవుతున్న ప్రొడక్షన్ అంచనా చూస్తే మనం ఆశించిన ఫలితాలు రావడంలేదని స్పష్టంగా తెలిసిపోతుంది రిసెర్వ్ అకౌంట్ ఎక్స్‌పెండిచర్ 1957-62 ల మధ్య 174 నుంచి 325 లక్షలకు పెరిగింది 1962-67 ల మధ్య 325 నుంచి 805 లక్షల వరకు పెరిగింది ఇట్లాగే పెంచుకుంటూ పోతున్నాము బాట్ సైడ్ ది రిసెర్వ్ అకౌంట్ కూడా అదే విధంగా పెంచుకుంటూ వెళ్లాం అన్ని విషయాలలోను పెంచుకుంటూ ఖర్చు చేస్తూనే ఉన్నాం కాని ఆశించిన ఫలితాలు రావడంలేదు గ్రీన్ రెవెల్యూషన్ అంటున్నాము నిజంగా వచ్చిందా అని ఆలోచిస్తే రాలేదేమో అనే సందేహం కలుగుతుంది మొదటి ప్రణాళిక లో అగ్రికల్చర్ ప్రోగ్రామ్స్ క్రింద 13 పర్సంటు, ఇరిగేషన్, పవరుకు 61 పర్సంటు, ఎరిక్షమలకు 1 పర్సంటు, ట్రాన్స్‌పోర్ట్ కమ్యూనికేషన్స్ 4 పర్సంటు, సోషల్ సర్వీసెస్ కింద 21 పర్సంటు ఖర్చు చేస్తాం రెండవ ప్రణాళిక క్రింద అగ్రికల్చర్ ప్రోగ్రామ్స్ క్రింద 19 7 పర్సంటు, ఇరిగేషన్ పవరు క్రింద 30 9 పర్సంటు, పరిశ్రమలకు 5 4 పర్సంటు, ట్రాన్స్‌పోర్ట్ కమ్యూనికేషన్స్ 5 1 పర్సంటు ఈ విధంగా పెట్టాం మూడవ ప్రణాళికలో వీటిపై 22 5, 53 4 3, 4 8 పర్సంటు ఖర్చు చేసాము 1966-67 నుంచి 1970-71 వరకు అగ్రికల్చర్ క్రింద 51 పర్సంటు చేసాం 213 కోట్లు ఖర్చు చేసాము ఈ రకంగా మనం ఖర్చు చేసినప్పటికి నేను చెప్పదలచుకున్నది ఏమిటంటే – మనం ఆశించిన ఫలితాలు రాకపోవడానికి కారణాలు ఏమిటి అనేది మనం ఎనలైజ్ చేసుకోవలసి ఉంది డబ్బు ఎక్కువ భాగం పెద్ద పెద్ద ప్రాజెక్టులలో పడిపోవడంవల్ల పీరీడ్ ఆఫ్ జెస్టేషన్ ఎక్కువ అవుతుంది వాటి ఫలితాలు రావడానికి అవకాశం లేదు మిత్రులు చెప్పినట్లు, అనేక రాష్ట్రాలలో ప్రాజెక్టులు నేషనల్ ప్రాజెక్టులుగా తీసుకున్నప్పుడు బోకేన్‌గానైనా ప్రాజెక్టు ఒక్కటి ఆంధ్ర దేశంనుండి ఎందుకు తీసుకోరని కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నాము ఈ మధ్యనే మైసూరులో కాళీ నది పేరు ప్రాజెక్టు తీసుకున్నారు మన ప్రాజెక్టులలో ఎదో ఒక ప్రాజెక్టు కేంద్ర తీసుకోకపోతే మనం వడ్డీలపై వడ్డీలు లెక్క వేసుకోడమే అవుతుంది ఆ ఖర్చు తగ్గితే మనం వెంటవెంటనే రిటర్న్ వచ్చే వాటిలో పెడితే మనం ఆశించిన ఫలితాలు వస్తాయేమో అనిపిస్తుంది వీటిని ఎనలైజ్ చేసి బడ్జెటులో ఒక మార్గం చూపడానికి ప్రయత్నం చేస్తారని ఆశిస్తున్నాను వారు బడ్జెటు స్పీచ్‌లో చూపించిన ఆశ నిజంగా ఫలించాలని భగవంతుని ప్రార్థిస్తూ నమస్కారాలతో శలవు తీసుకుంటున్నాను

శ్రీ మొగల్ సైఫుల్లాబేగ్ (పీలేరు) – అధ్యక్ష మహాశయా, ఆర్థిక శాఖామాత్యులు ప్రవేశపెట్టిన బడ్జెటును నేను బలపరుస్తున్నాను నేను ఎక్కువ చెప్పదలచుకోలేదు మాకున్న కష్టసుఖాలు ప్రభుత్వ దృష్టికి తేవాలనుకుంటున్నాను నేను రాయలసీమకు చెందిన వాడిని క్షామపీడిత ప్రాంతం, దుర్భిక్ష ప్రాంతం అయిన రాయలసీమకు చెందిన నేను కొన్ని సూచనలు చేయదలచుకున్నాను రాయలసీమలో కేవలం బావుల మీద ఆధారపడుతున్న విషయం అందరికి తెలిసినదే

అక్కడ విద్యుచ్ఛక్తి యిస్తే వీదయినా చేసుకొనడానికి అవకాశం ఉంటుంది రెమ్యూనరేటివ్ అనే పద్ధతి రాయలసీమలో తీసివేయాలి మినిమం చార్జెస్ ఎంత అయినదో అంతే తీసుకోవాలని కోరుతున్నాను రైతులకు పాస్‌బుక్ యిస్తామని ప్రభుత్వం ఎన్నో సంవత్సరాలనుంచి చెబుతున్నది పాస్‌బుక్ యిస్తే అతనికి యింత భూమి ఉన్నదని స్పష్టంగా తెలుస్తుంది అందుచేత అతనికి బ్యాంకులనుంచి అప్పు దొరికే అవకాశం ఉంటుంది అందుచేత పాస్‌బుక్ యివ్వాలని కోరుతున్నాను హరిజనులకు యిండ్ల వసతులు కలుగచేస్తున్నారు అదేమాదిరిగా యితర జాతులకు వడ్డె ఎరుకలు, మస్లీములు వీరవాళికి యిండ్లకు స్థలం యిస్తే బాగుంటుంది ఆ విధముగా చేయాలని కోరుతున్నాను అనెంప్లాయిమెంటు ప్రాబ్లెం చాలా ఎక్కువగా ఉంది ప్రతి తాలూకాలో కూడా ఒక భారీ పరిశ్రమ పెట్టి కొంతవరకు ప్రభుత్వం ఆదుకోవాలని మనవిచేస్తున్నాను రాయలసీమ బోర్డు వచ్చింది. దానికి యిచ్చిన డబ్బు అన్ని జిల్లాలకు సమంగా పంచమంటున్నారు అలా కాకుండా వెనుకబడిన జిల్లాలకు ప్రాధాన్యం యిచ్చి కాస్త ఎక్కువగా యివ్వాలని కోరుతున్నాను రాయలసీమ బోర్డును స్టాట్యూటరీ బాడీగా చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను జనాభా బాగా పెరిగి పోయింది కాబట్టి వైద్యంలో ప్రతిదానికీ ఒక ప్రత్యేకమైన డైరక్టరును పెడితే బాగుంటుంది ఫ్యామిలీ ప్లానింగుకు ఒక డిఎంఎస్ మెడికల్‌కు ఒక డిఎంఎస్ మెడికల్ ఎడ్యుకేషన్‌కు ఒక డిఎంఎస్ మూడు భాగాలు చేస్తే బాగుంటుందని చెబుతూ నాకీ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు చెబుతున్నాను

శ్రీ యస్ రామచంద్రారెడ్డి —అధ్యక్షా, 5 రోజుల తరువాతనైనా అనుమతి నిచ్చినందుకు కృతజ్ఞతలు చెబుతున్నాను

మిస్టర్ చైర్మన్ —5 నిముషాలలో ముగించండి

శ్రీ యస్ రామచంద్రారెడ్డి —అధ్యక్షా, సాంఘిక న్యాయం చేకూర్చే విధముగా అభివృద్ధి సాధించే దృక్పథంతో రూపొందించిన బడ్జెటును ప్రతిపాదించినందుకు అభినందిస్తున్నాను ముఖ్యంగా దుర్బల వర్గాలను బాగు చేయడానికి అనేక పథకాలు రూపొందించినారు చాలా సంతోషం 72-73 లో వీడుస్నర కోట్లు కేటాయించినారని ఉంది 70-71 లో 6 2 కోట్లు ఖర్చయినదని చెప్పినారు 71-72 లో ఎంత ఖర్చు పెట్టినారో చెప్పలేదు ఆది 71-72 కంటె 72-73 లో తగ్గిపోయినదేమోనని అనుమానం కలుగుతున్నది

శ్రీ పి వి కె రావు —వారిది మెయిడెన్ స్పీచా? వ్రాసుకు వచ్చి చదువుతున్నారు?

శ్రీ యస్ రామచంద్రారెడ్డి —నేను వ్రాసినది చదవడం లేదు ఆర్థిక ఒనరులు లేక 9 కోట్లు యిరిగేషను, ఎలక్ట్రిసిటీలలో కోత పెట్టడం దురదృష్టకరం దీనివల్ల సోషలిస్టు సమాజం కాదుకదా వెల్ఫేరు సమాజం కూడా ముందుకు పోతున్నట్లు సూచించడం లేదు ఎట్లా ఆయినా ఆ 9 కోట్లను సమకూర్చుకోవాలని మనవి చేస్తున్నాను మన రాష్ట్రంలో కేవలం పేదరికం మాత్రమే లేదు ధనరాసులు కూడా ఉన్నాయి కింగు కోటీలో కోట్ల విలువచేసే బంగారం, వెండి

వజ్రవైడూర్యాలున్నాయి మేటలు పడి ఉన్నాయి కింగు కోటీలో ఉన్న ధనరాసులను పోచంపాడుకుగాని మరొక దానికిగాని తెలంగాణాను అభివృద్ధి చేయడానికి వినియోగించాలి అది నైజాం నవాబు ప్రజలను దోపిడిచేసి జమచేసిన బంగారం కాబట్టి దానిని వినియోగించడానికి చట్టరీత్యా అవసరం అయితే చట్టం చేయండి 60 కోట్లు యిండ్ల స్థలాలకు కేటాయించినారు మంచిది, చాలా సంతోషంగా ఉంది అదే విధముగా పట్టణ ప్రాంతంలో ఉన్న బీద ప్రజలకు అద్దె యిండ్ల సమస్య ఎక్కువగా ఉంది రెంటు కంట్రోలు యాక్టు సక్రమంగా అమలు జరగడం లేదు దానిని సవరించి సక్రమంగా అమలు పరచాలి ఈ డెమోక్రసీలో యిటువంటి బడ్జెటులో తలపెట్టిన వెల్ఫేరు మెజర్సు సక్రమంగా అమలు పరచాలంటే కేపిటం బ్యురోక్రసీకి వదిలిపెడితే పని జరగదు ఈ సందర్భంలో ఒక సూచన చేయదలచుకున్నాను ప్రక్కన మైసూరు ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ ఉర్స్‌గారు administrative efficiency పెంచడానికి చర్య తీసుకున్నారు. ముఖ్యంగా మంత్రివర్యులు 10 రోజులు మాత్రమే నెలకు టూరు చేసి నెలలో తక్కిన 20 రోజులు రాష్ట్ర రాజధానిలో ఉంటూ కార్యక్రమాల మీద కాన్సెంట్రేషను చేసినారు అటువంటిది మన దగ్గర కూడా అమలు పరచాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను

శ్రీ జె నరసింగరావు —అధ్యక్ష, ఈ బడ్జెటు చాలా యాంబిషస్‌గా ఉంది కష్టపడి ఆర్థిక మంత్రిగారు తయారు చేసినట్లుగా ఉంది అందుకు నా ధన్యవాదాలు అర్పిస్తున్నాను ఎంత హైలీ యాంబిషస్‌గా పెట్టినప్పటికీ పద్ధతి మాత్రం పెనుకటి పద్ధతిలోనే ఉంది ఇది తయారు చేయడానికి సహాయపడిన ఉద్యోగులు పెనుకటి తరానికి చెందినవారు కావడంవల్ల వారిని క్రొత్త పద్ధతులు విధానాలు ఆకర్షించవు అటువంటివారికి బదులుగా యంగ్ అండ్ ఎనర్జెటిక్ ఆఫీసర్సు సహకారాన్ని తీసుకోవాలి యుగధర్మాన్ని గుర్తించాలి ఈ యుగానికి చెందినవారినే వేసుకుంటే మనం అనుకున్న కార్యం సాధించుకోగలం ఏజ్ ఒర్డ్ అయినవారిని పెంచ్నె యింటికి పంపించాలనడం లేదు కాని మన పథకాలు యింప్లిమెంటు చేసే దగ్గర మాత్రం యంగ్ ఐ ఎ యస్ ఆఫీసర్సును వేస్తే మన ఆశయాలు సాధించగలుగుతాం మనకు స్వతంత్రం వచ్చిన 1947 తరువాత ఒక జనరేషన్ వచ్చింది మన ఆశయాలను సాధించుకోడానికి అటువంటి యంగ్ అండ్ ఎనర్జెటిక్ ఆఫీసర్సును వేయాలి కరప్షను పెరుగుతుందంటే అందుకు గల అవకాశాలను తీసివేయాలి మనం చట్టాలు చేసేటప్పుడు అధికారులకు డిస్క్రిషనరీ పవర్సు లేకుండా చేస్తే కరప్షను తగ్గుతుంది మన విద్యా విధానంలో కూడా మార్పు రావాలి అగ్రికల్చరల్ కాలేజ్ విధానంలో కూడా మార్పు రావాలి అవేవీ తేకుండా పాక వాటితో సోషలిజం రావడం అంటే కష్టం ప్రెసిడెన్సింగులో విద్యావిధానంలో మార్పు రావాలి సెక్సెట్‌బుక్సు మార్చాలి సోషలిజం తెద్దామంటే కేవలం లాండ్ రిఫారమ్సు చాలవు యిన్కంకు కూడా సీలింగు పెట్టాలి అది కూడా గమనించాలని మనవి చేస్తున్నాను

కో ఆపరేటివ్ మూవ్‌మెంటు వుంది సక్సెస్ కాదని ఆబోహ వుంది కావడములేదు నిజముగా కూడ ఎందుకు కావడము లేదు? ప్రాఫిట్ మోటివ్ లేదు.

నో ప్రాఫిట్, నో లాస్ మీద నడుపుతున్నాము అదే బేస్‌గా తీసుకొన్నప్పుడు ఎప్పటికి సక్సెస్‌ఫుల్ కాదు కాబట్టి ప్రాఫిట్ మోటివ్‌తో పని చేసినవారికి ఇన్‌సెన్ టివ్ యివ్వవలసివుంటుంది లేకపోతే ఎన్ని నేషనలైజ్ చేసినా అది సాధ్యము కాదు కాబట్టి అటువంటి విధానాన్ని అమలుపరచాలని మనవిచేస్తున్నాను ఎలక్ట్రిసిటీకి సంబంధించి క్లస్టర్ స్కీమ ఇంట్రడ్యూస్ చేశాము బాగానే పని చేస్తున్నవి కరీంనగర్ జిల్లా సిరిసిల్లలో ఇంట్రడ్యూస్ చేశారు That is in my Constituency It is working very nicely అటువంటి స్కీములు ఎక్స్‌పెరిమెంటల్‌గా ప్రతి జిల్లాలోను చేస్తే ఎలక్ట్రిసిటీకి సంబంధించి ఎటువంటి కంప్లెయింట్సు లేకుండా వుంటుంది కనుక దానిని అమలులో పెట్టాలని ప్రార్థిస్తున్నాను ఏ ప్లాను తీసుకొన్నా అనుకొన్న టైములో పూర్తి చేయాలి కాని సంవత్సరం అంటాము 10 సం లు పడుతుంది దానివల్ల ఖర్చు పెరుగుతుంది మిత్తికి మిత్తి ఎవరి మీదనో ఆధార పడివుంటాము అందువల్ల తక్కువ స్కీములు తీసుకొన్నా చేస్తామన్న టైములో పూర్తి చేయవలసివుంటుంది. చేయగలమా లేదా అనేది చూసి చెబితే మంచిదని మనవిచేస్తున్నాను

(శ్రీ జె ముత్యాలు (సాలూరు) — అభినందనీయుడైన అధ్యక్ష, ఆర్థికమంత్రి గారు ప్రవేశపెట్టిన అమూల్యమైన బడ్జెటును మనస్ఫూర్తిగా ఆమోదిస్తున్నాను వారు ప్రతిపాదించిన బడ్జెటు స్పీచ్‌లోని 11 పేజీలో ఏర్పాటు చేసినట్లు గిరిజన సహకార జనపనార ఫ్యాక్టరీ శ్రీకాకుళం జిల్లా షెడ్యూల్డ్ ప్రాంతములో ఏర్పాటుచేయబడుతుంది త్వరలో ప్రభుత్వ సమ్మతి లభించగలదని అనుకొంటున్నామని చెప్పారు అది సాలూరులో నిర్మించవలసినదిగా ప్రార్థిస్తున్నాను సాలూరులోమాకు నేటికి ఏ ప్రాజెక్టు నిర్మాణము కాలేదు మామిడిపిల్ల దగ్గర మొఖాసాదండిగామ్మపై ప్రాజెక్టు నిర్మించడానికి 26-9-50 జి ఓ నం 2528 క్రింద శాంక్షను చేయబడినది ప్రాథమిక దర్యాప్తు పూర్తిచేసి, మేజరు దర్యాప్తు పూర్తి చేయించి ఎస్టిమేట్సుతో 4-12-65న శ్రీకాకుళం జిల్లా కలెక్టరు సిఫార్సుతో చీఫ్ ఇంజనీరుకు పంపించారు కాని ఆ ప్రాజక్టును నేటి వరకు ప్రారంభించలేదు వెంటనే దానిని ప్రారంభించాలని కోరుతున్నాను అక్కడ మూడు వంతులు గిరిజనులు అది గిరిజన ఏరియా అక్కడ ఇప్పటికి ఇళ్లు నిర్మించడము లేదు గిరిజనులకు ఇళ్లు నిర్మించాలని ప్రార్థిస్తున్నాను సమితి ప్రెసిడెంట్లకు పవర్సు తీసివేసినా టీచర్లను ట్రాన్సఫర్ చేస్తున్నాను పవర్సు తీసివేయడమే కాకుండా అసలు ఆ పదవులే తీసివేసే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను

(శ్రీ యెడం చెన్నయ్య (రేపల్లె) — ఆర్థికమంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటుమ బలపరుస్తూ ఈ సం రం బడ్జెటు సామాన్య ప్రపల సంక్షేమానికి సోషలిజం స్థాపనకు అనుకూలముగా వుందని చెప్పవలసివుంటుంది అప్పోజిషనువారు అవును అన్నది కాదు అంటారు దానిలో మంచివుంటే మంచిఅని చెడుఉంటే చెడుఅని చెప్పాలి మంచివున్న ప్పటికి చెడుగా వుందని చెప్పడము మంచిది కాదు ఒక్కటే పాతము క్రింద చెప్ప డము మంచిది కాదు మొన్ననే మా ప్రాంతానికి పోయి వచ్చాను ఈ సం ధరలు విపరీతముగా పెరిగిపోయి వున్నవి. ధాన్యము బస్తా రేటు రు 60 లు వుంది

పేద ప్రజానీకము చాల బాధ పడుతున్నారు అందుపల్ల ప్రతి గ్రామములోను ఒక చౌక డిపోను పెట్టే ఏర్పాటు చేయాలని కోరుచున్నాను పేద ప్రజానీకము ఆకలి మంటను తీర్చడానికి చర్య తీసుకోవాలి ఎనుక ప్రతి గ్రామ ప్రాంతములోను ఒక చౌక డిపోను ఏర్పాటు చేయాలని కోరుచున్నాను నాగార్జునసాగర్ ప్రాజక్టు వచ్చిన తరువాత చీరాల తాలూకాలో మాగాణి క్రింద వుండే ప్రాంతములో ఎక్కువ వరదలు వచ్చి పంటలు కొట్టుకు పోతున్నవి 2, 3 సం ల నుంచి పంటలు పండడము లేదు మురుగు కాలువను ఏర్పాటు చేశారు ఏదో రైల్వే మార్గము ఏర్పాటు పనివల్ల ఈ కాలువ పని ఆగిపోయింది మురుగు కాలువ ఏర్పాటు వుంటే రైతులు ఎక్కువ పంటలను పండిస్తారు రేపల్లె తాలూకాలోని ప్రతి గ్రామములోను పాల సరఫరా కేంద్రాలు ఏర్పాటు చేశారు స్కీము వేస్తాము కాని పూర్తి చేయడములేదు అక్కడ పాలు పూర్తిగా వినియోగము కావడానికి ఒక పాల ప్రాజక్టును గుంటూరులో ఏర్పాటు చేస్తే మంచిది ఇకి చేనేత వారు వున్నారు అగ్ని ప్రమాదాలలో నష్టపడిన వారికి తగిన అస్సులు యిప్పించి సహాయపడవలసినదిగా కోరుచున్నాను మత్స్య పారిశ్రామికులు వున్నారు వారికి కూడ సదుపాయం కలుగచేస్తే లేదరు పైకి వస్తారు అని మనవిచేస్తున్నాను

శ్రీ ఆప్పడుదొర —అధ్యక్ష, ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటును బలపరుస్తూ కొన్ని ముఖ్యమయిన విషయాలు మనవి చేయ దలచుకొన్నాను ప్రతి సంవత్సరం మా జిల్లా కరువుకు గురి అవుతున్న విషయము తెలిసినదే ఇంతవరకు నారుమళ్లు లేవు విశాఖపట్టణము జిల్లాను కరువు జిల్లాగా గుర్తించి అక్కడి రైతులకు కొన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరుచున్నాను ఇటీవల అగ్ని ప్రమాదాలకు గురి అయిన గ్రామాల్లోని ప్రజానీకానికి కొంత సహాయము చేశారు మా జిల్లాకు యిచ్చిన డబ్బు చాల తక్కువ అని మనవిచేస్తున్నాను మా జిల్లా చాల వెనుకపడిన ప్రాంతము ఇల్లు పోయిన వారు చుట్టిల నిర్మించుకోనలేని కష్ట దశలో వున్నారు కృష్ణా జిల్లాలో రూ 250 ఇస్తూ ఎక్కాపీ లోన్స్ కూడ యిస్తున్నట్లు భోగట్టా తెలుస్తున్నది రాయలసీమ, తెలంగాణా ప్రాంతాల కంటె వెనుకపడిన విశాఖపట్టణము జిల్లాకు కూడ ఆ రకమైన సహాయము చేయాలని, అగ్ని బాధితులకు యిచ్చే సహాయాన్ని హెచ్చు చేయాలని మనవిచేస్తున్నాను ఇరిగేషను విషయము మా జిల్లాలో చిన్న చిన్న గడ్డలు వున్నవి డామ్సు కాని, రిజర్వాయర్సుగాని కడితే ఎంతో ఉపయోగము వుంటుందని స్వాతంత్ర్యము వచ్చినప్పటి నుంచి ఇటు ప్రభుత్వానికి, డిపార్టుమెంటు వారికి ఎన్నో మెమోరాండములు యివ్వడమే కాని కార్యక్రమము రూపములోకి వచ్చినట్లు కన్పించడము లేదు ఆదేరకంగా చంపావతి గౌస్తానదివంటి నదులు వున్నాయి. వాటిమీద రిజర్వాయర్సు ఏర్పాటు చేస్తే ఉపయోగంగా వుంటుంది గోదావరిపై రిజర్వాయర్ ఏర్పాటు చేసి విశాఖపట్టణంకు నీరు తీసుకురావాలని పెద్దలు సూచించారు అంతేగాక శబరి, కూనవరం దగ్గర రిజర్వాయరు ఏర్పాటు చేస్తే ఈస్టు గోదావరిలో మెరక పరియాలకే గాక శ్రీకాకుళం జిల్లాలో నాలుగు తాలూకాలలో హైలెవెల్‌కు రావడానికి అవకాశం హెచ్చుగా వుంటుందని చెబుతున్నారు అది కూడా పరిశీలన చేస్తే బాగుంటుందని మనవి

చేస్తున్నాను ఇటీవల భూసంస్కరణల నినాదం తీసుకువచ్చారు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత జమిందారిని రద్దు చేశాము ఇనాందార్లు, ముఖాసాదార్లను రద్దు చేశాము 61 లోనే భూసంస్కరణల విషయంలో ఒక నిర్ణయం తీసుకొని వున్నాము ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొని తిరిగి దానిని తిరుగ తోడటం ఎంతవరకు సబబు అనేది కూడా ఆలోచించాలి ఈనాడు దేశంలో ఎన్నో ఫరమ్స్ వున్నాయి ధనవంతులు వున్నారు ఉద్యోగుల కేటగిరీస్‌లో అంతస్థులు వున్నాయి త్వరగా సోషలిజం తీసుకురావాలనే ఉద్దేశంతో ఎనులు చేయాలి దెబ్బ మీద దెబ్బ అన్నట్లు 61 లో ఇచ్చిన ఎగ్జెమ్షన్స్ రద్దు చేశారు ప్రభుత్వం ఏమి నిర్ణయం తీసుకున్నా అధికారుల తాలూకా బాధ్యం వుంటున్నది మిషినరి మారాలని మంత్రులు పదే పదే చెబుతున్నారు ఏ ఏ కొత్త పద్ధతులు అవలంబిస్తే త్వరగా పనులు జరుగుతాయో ఉత్తర్వులు అమలు జరుగుతాయో ఆ విధమైన మార్పులు ప్రభుత్వం తీసుకురావాలని కోరుచున్నాను గ్రామ లెవెల్ నుండి రాష్ట్ర లెవెల్‌వరకు ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కారం కావాలి ఎన్నో సంవత్సరాల నుండి రెవెన్యూ బోర్డును రద్దు చేయాలంటున్నాము సెక్రటేరియట్‌లో అనవసరమైన కాలయాపన జరుగుతున్నది అటువంటి స్టాఫ్ ఎల్ డి సి లు, యు డి సి లు వున్నారు ఫయిల్స్ పాపం పెరిగినట్లు పెరిగి పోతున్నాయి రెవెన్యూ బోర్డులో కాని సెక్రటేరియట్‌లో కాని అనవసరమైన చెత్తను తీసివేసి సెక్రటరీస్‌ను ఎక్కువ చేసి పనులు త్వరగా జరిగేటట్లు చూడాలని కోరుతున్నాను ఒక్కొక్క జిల్లాకు ఒక్కొక్క మంత్రిగారు వున్నారు. తమ తమ పోర్టిపోలియోలో పనులు వెంటనే జరిగేటట్లు ఏ మంత్రికి ఆ మంత్రి తగు శ్రద్ధ తీసుకోవాలి కలెక్టరు వున్నారంటె జమాబందీలు చూస్తారు, టూర్స్‌కు వెడతారు ఎప్పుడు చూసినా ప్లేన్ దగ్గర కనబడతారు కనుక మంత్రులు తమ శాఖల క్రింద ఆలస్యం లేకుండా త్వరితంగా పనులు జరిగేటట్లు చర్యలు తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ వి బి తిరుమలయ్య (వికారాబాద్) —అధ్యక్ష, ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటును ఆమోదిస్తూ కొన్ని విషయాలను చెప్పదలచుకున్నాను వికారాబాదు తాలూకాలో రెండు సంవత్సరాల నుండి వర్షం లేక ప్రజలు బాధ పడుతున్నారు వున్న ప్రాజెక్టులో నీరు చాలడం లేదు సర్పనపల్లి ప్రాజెక్టుకు 7 8 లక్షలు ఖర్చు పెట్టి ఎందుకు దానిని పూర్తి చేయలేదో మంత్రిగారు తమ సమాధానంలో చెప్పాలని కోరుతున్నాను హాస్టల్స్ సక్రమంగా నడిచేటట్లుగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి వికారాబాద్ తాలూకాలో హరిజనులకు చాలా అన్యాయాలు జరుగుతున్నాయి అక్కడ రిగ్గులు వేసినా హరిజనులను నీరు వాడుకోవడం లేదు గవర్నమెంటు వెంటనే చర్యలు తీసుకొని హరిజనులకు కూడ నీటి సదుపాయం కలుగచేయాలని కోరుతున్నాను హరిజనుల పేర వచ్చే డబ్బును వారికి ఖర్చు పెట్టకుండా ఇతరులకు ఖర్చు పెట్టటం జరుగుతున్నది. మా తాలూకాలో 182 గ్రామాలు వున్నాయి. పర్గి తాలూకా వుంది. మా ప్రాంతంలో ఎలక్ట్రిసిటికి చాలా ఇబ్బందిగా వుంది మేము ఎన్నిసార్లు జిల్లా పరిషత్ చైర్‌మన్‌కు, సెక్రటరికి చెప్పినా ఎవరూ పట్టించుకోవడం లేదు వికారాబాద్ తాలూకాలో చెరువులు లేవు.

కుంటలు లేవు ఆది సిటీకి దగ్గరగా వున్నా చాలా వెనుకబడిన తాలూకా, వికారాబాద్, తాండూరు, పర్ణి, చేవెళ్ళ తాలూకాలలో చెరువులు కాని, కుంటలు కాని లెవు ఆక్కడ ప్రజలు నీటికి ఇబ్బంది పడుతున్నారు కనుక ప్రభుత్వం నీరు సప్లయి ఆయేటట్లు చూడాలని, ఎలక్ట్రిసిటీ ఇప్పించాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను

Sri K Subba Rao (Proddatur) —Mr Speaker, Sir This Budget, the Central or of the State seems to be on one and the same pattern, cutting the coat according to cloth Additional taxation is introduced in the Budget Speech of the Finance Minister May I say already the common man is over-burdened with heavy taxation and any further taxation will be a much more burden on him As a matter of fact any indirect taxation is passed on to the common man or consumer Stupendous unemployment problem, soaring prices, drought conditions are some of the major problems facing the Government It requires a deep consideration Our State is primarily an agro-based State, and therefore rapid industrialisation is necessary to solve the problems existing in the State Unfortunately industrialisation is going on at a slow pace and unless rapid industrialisation takes place and immediate steps are taken to achieve that, the all-out development of the State will be static and far behind compared to other States.

We will be far behind when compared to other advanced States Agriculture too must develop by using modern methods of agriculture to increase they yield to the maximum level. But unfortunately the yield is on the decline in our State May I point out that Haryana and Punjab States, primarily wheat growing states, are now cultivating paddy and are now in a position to export rice to other deficit areas

Rayalaseema with its abundant natural wealth which is not properly exploited, is far behind, with droughts annually as a recurring feature Rayalaseema cannot boast of any major irrigation project or any major industry and that is very unfortunate We must thank the Government for having agreed to set up a Nylon thread factory in one of the districts of Rayalaseema Recently certain backward areas have been earmarked for purposes of according special concessions and we are happy that an area equivalent to two districts in Backward Rayalaseema and Telangana has been selected for special concessions and subsidy We are sorry that our State Government has yet to come out with special concessions applicable to these areas Functional incentives are absolutely essential to attract new entrepreneurs Rayalaseema cannot boast of any major irrigation project, except one, the K C Canal-a boon conferred by the British Government about more than a century back, and it serves only two districts of Rayalaseema, Kurnool and Cuddapah Even this K C canal is not having its full impact on the concerned areas for various reasons Water in the canal is not properly distributed, for which a thorough investigation has to be conducted in order to do full justice to all concerned Whenever shutters are necessary, they have to be fixed and sluices on the canal at important places have to be constructed and steps should be taken to see that full quota of water to Cuddapah

district is assured Subsidiary canals to K C canal are too long and hence the tail-enders are being handicapped by inadequate water-supply Hence lift irrigation wherever it is possible should be attended to to help the tail-enders A small reservoir at Kurnool will be of much use to supplement water supply to the K C canal and it may not cost a huge amount So the Government may be pleased to consider that proposal Sir, it is Gandikota project that was agitated for a long time It was not accorded either by the British Government or by the composite Madras State Government or even by our own Government In its place Mylavaram project was sanctioned, and it is only an apology for the former project Gandikota project should have been constructed long ago as it could have commanded an ayacut of more than 2 lakhs of acres Now the Mylavaram project has got only 20-25 thousand acres ayacut

I request the Minister for Finance to bear all these suggestions in mind

శ్రీ డి సత్యనారాయణరెడ్డి (రామచంద్రాపురం) —అధ్యక్ష, ఆర్థికశాఖ మంత్రి గారు ప్రవేశపెట్టిన బడ్జెటును ఆమోదిస్తున్నాను వ్యవసాయము ప్రధానముగా వున్న మన రాష్ట్రములో ఆర్థిక సాంఘిక అసమానతలను తొలగించడానికి రాష్ట్ర ప్రభుత్వము తెస్తున్న భూసంస్కరణలు హర్షదాయకము ఈ విషయానికి సంబంధించి ప్రభుత్వానికి ఒకటి మనవి చేయదలచుకున్నాను భూకమతాల గరిష్ట పరిమితి పెట్టినప్పుడు కేవలము భూమిని నమ్ముకొని వున్న రైతాంగానికి ప్రభుత్వము కొన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయవలసి వుంది పంటల బీమా పథకము, కావలసిన ఆర్థిక సహాయము ఎరువులు, పండించిన పంటకు మార్కెటు సౌకర్యాలు, రైతుకు కల్పించాలి రైతు అనేక యిబ్బందులను ఎదుర్కొనవలసివస్తున్నది అతివృష్టి అనావృష్టివల్ల మరి పంటలకు చీడపురుగులు పట్టి, రైతులు పెట్టుబడి పెట్టినప్పటికి అధిక నష్టాలకు గురి అయి అప్పుల పాలు అవుతున్నారు అందుకని రాష్ట్ర ప్రభుత్వము పంటల బీమా కథకము ప్రవేశ పెట్టినట్లయితే, రైతులు అప్పుల బాధనుండి బయటపడి ధైర్యంగా వుండగలరు రెండవది, రైతుకు ఆర్థిక సహాయము ప్రభుత్వము గ్యారంటీగా అందించిన నాడు అతను అధిక పంటలు పండించడానికి అవకాశము వుంది ఇప్పుడువున్న ప్రభుత్వ సంస్థలనుండి రైతుకు ఆర్థిక సహాయము దొరకడము కష్టముగా వుంది పాసు బుక్ సిస్టమ్ ప్రవేశపెట్టినట్లయితే యీ గొడువ తీరగలదు ఇతర దేశాలలో రైతులకు ఆర్థిక సహాయము, ఎరువులు సప్లయి చేస్తున్నారు, అందుకని వారు పంటలు ఎక్కువగా పండిస్తున్నారు పండించిన పంటకు మార్కెటు సౌకర్యాలు కల్పిస్తున్నారు ఈ విధంగా మన రాష్ట్రములో కల్పించిననాడు భూసంస్కరణలు దిగ్విజయము కాగలవు భూమి లేని రైతులకు

Sri Kudupudi Prabhakara Rao —A point of order, Sir Can a member be permitted to read out his speech?

Mr Chairman —If it is his maiden speech, he can

శ్రీ డి సత్యనారాయణరెడ్డి —గోదావరి ఆనకట్ట కట్టే విషయములో ఆర్థిక సహాయము చేయనందున ప్రగతి సాధించలేకపోతున్నాము, రైతులు చాలా ఆందోళన

పడుతున్నారు ప్రభుత్వము వెంటనే ఆర్థిక సహాయము యిచ్చి గోదావరి బ్యారేజి పూర్తి చేయాలని కోరుచూ అధ్యక్షులవారికి నమస్కారాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ విజయభాస్కరమణి (తిరుపతి) —అధ్యక్ష, ఆర్థిక శాఖ మంత్రిగారు సభలో ప్రవేశపెట్టిన బడ్జెటును హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను ఇది పేద ప్రజల బడ్జెటు అని నేను భావిస్తున్నాను ఆర్థిక సామాజిక విద్య వైజ్ఞానిక రంగాలలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడానికి యీ బడ్జెటు వుదేశించబడింది శాంతియుత విప్లవానికి శ్రీకారమును నిర్మాణానికి దోహదపడిన పునాది యీ బడ్జెటులో వేయడం జరిగిందని భావిస్తున్నాను దీనిలో ముఖ్యంగా ఏడు స్థూల రంగాలకు సంబంధించిన ఆర్థికాంశాలను ప్రవేశపెట్టడము జరిగింది వాటిని దృష్టిలో పెట్టుకొని యిది పేద ప్రజల బడ్జెటు అని మనవి చేసుకుంటున్నాను

మన ఆర్థిక పరిస్థితులు విషయంలో మన రాష్ట్రం పురోభివృద్ధి కావాలంటే స్టేట్ ప్లానింగ్ కమిషన్ ఏర్పాటు చేయాలి వ్యవసాయ రంగం అభివృద్ధి చేసి మార్పులు తేవడానికి కృషి చేసి కృష్ణా, గోదావరి డెల్టాలలో వరి పంట ఎక్కువగా పండించాలి రైతులకు ధన సహాయం ఎక్కువగా చేయాలి తరువాత అగ్రికల్చరల్ గ్రాడ్యుయేట్సు ఎంప్లాయిమెంటు ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారు వారి విజ్ఞానం వృధాకాకుండా మనం చూడాలి వారికి ఉపాధి కల్పించడానికి—కోఆపరేటివ్ ఫార్మింగ్ ద్వారా వారి సర్వీసెస్ ఉపయోగించుకోవాలి వారు వ్యవసాయం చేయడానికి తగిన సహాయం వారికి ఇవ్వాలి గ్రాడ్యుయేట్సు కూడ తమ సహకారం ప్రభుత్వానికి ఇవ్వాలి వారి పురోభివృద్ధికి సౌకర్యాలు కల్పించకపోతే మనకు నష్టము వాటిల్లుతుందని మనవిచేస్తున్నాను

తరువాత ఏజన్సీ ప్రాంతాలయిన అరకు, చింతపల్లి ప్రాంతములలో కాఫీ తోటలు విరివిగా పెంచబడుతున్నాయి అవి బాగా అభివృద్ధి పరచాలి మన ప్రణాళికాభివృద్ధికి పరిశ్రమలు అత్యవసరం. పరిశ్రమలు లేకపోతే దేశం పురోభివృద్ధి కాదు పరిశ్రమలలో తగిన మార్పులు తెచ్చి అభివృద్ధి కాకపోతే ఆంధ్ర రాష్ట్రం వెనక్కు పోతుంది పరిశ్రమలో విప్లవము రావాలి ప్రతి ఇల్లు ఒక కర్మాగారం కావాలి ప్రతి పట్టణములోనూ భారీ పరిశ్రమలు, ప్రతి గ్రామములోను చిన్న పరిశ్రమలు రావాలి ప్రతి ఇల్లు ఒక కుటీర పరిశ్రమ కలిగి ఉండాలి సిల్క్, కాటన్ మిల్సు రేణిగుంటలో ఉన్నవి ఓపెను చేయాలి నిరుద్యోగులకు పని కల్పించాలి తిరుపతిలో వెంట్రుకల పరిశ్రమ విగ్ ఫ్యాక్టరీ స్థాపించారు అది అభివృద్ధి కావాలి పంచాయితీలు గ్రామ ప్రాంతాలలో న్యాయ పరిపాలన చేయడములో ఫెయిల్ అయినవి దానికి ఎడ్మినిస్ట్రేషను లెవెలులో పెరుగుతున్న ఎక్స్‌పెండిచరు వేస్టు కాబట్టి అది అబాలిష్ చేయాలి మునిసిపాలిటిస్‌ను కూడా అబాలిష్ చేయాలి తరువాత రిట్రెంచ్‌మెంట్ ఏజి 50 సంవత్సరాలకి తగ్గించి నిరుద్యోగులయిన యువకులకు ఉపాధి కల్పించాలి, రిట్రెంచ్ అయినవారికి సహాయం పెన్షను ఇవ్వాలి నేను వెంకటేశ్వరా యూనివర్శిటి ఎన్నికలలో గెలిచాను అసంబ్లీలో మనకు పునాది

కావాలంటె విజ్ఞానం అవసరం ఆ విజ్ఞానం కాలేజీలలోను, మ్యూజియంలోనూ సంపాదించుకోవచ్చు ఎడ్యుకేషనులో మార్పులు రావాలి ఎడ్యుకేషను విషయంలో యూనిఫార్మిటి ఆఫ్ ఎడ్యుకేషను ఉండాలి విద్యా విధానం ఒకే విధంగా ఉండాలి ఎలిమెంటరి స్కూలు దశలోనే ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు ఉండేట్లుగా రూపొందించాలి అప్పుడే ఎలిమెంటరి స్కూలు దశలోనే విజ్ఞానం పెరగడానికి అవకాశం ఉంటుంది మనకు స్త్రీ స్వాతంత్రం ఉంది స్త్రీలకు ప్రత్యేక హక్కులు కల్పిస్తున్నాము నవ భారతములో వారి పాత్ర ఎక్కువగా ఉన్నది కాబట్టి తిరుపతిలో స్త్రీల పద్మావతి కళాశాల యూనివర్శిటిగా మార్చాలని కోరుతున్నాను సెక్సుంల్ ఎడ్యుకేషను మంత్రిగారు సెక్సికల్ యూనివర్శిటి స్థాపిస్తున్నట్లుగా తెలియచేశారు మనకు ఒక సెక్సటయిల్ ఇన్‌స్టిట్యూట్ కూడా స్థాపించాలని కోరుతున్నాను

తరువాత రాయలసీమ కరువు ప్రాంతమని అందరకూ తెలుసు అక్కడ వ్యవసాయము చేసుకోడానికి, త్రాగడానికి నీరు దొరకదు ఆ ప్రాంతముకు త్రాగడానికి వ్యవసాయమునకు నీరు పుష్కలంగా అయేట్లుగా చూడాలి ఉత్తర భారతము దక్షిణ భారతము కలిపినట్లయితే దక్షిణ భారతముకు నీరు సప్లయి చేయవచ్చు మన ఆంధ్ర సంస్కృతి హిప్పిస్ వలన నాశనమవుతున్నది కాబట్టి హిప్పిస్‌ను మన రాష్ట్రమునకు రానివ్వకుండా కూడాలి పోలీసు శాఖకు 65 లక్షల రూపాయలు వారి ఆయుధములు ఇంప్రూవ్‌మెంటుకు ఇచ్చారు అది చాలదు అది రెండు కోట్ల రూపాయలకు పెంచాలి ప్రతి సర్కిల్ ఇనస్పెక్టరుకు ఒక జీప్ ఉండాలి తిరుపతి కొండపయిన రేడియో కేంద్రము లేదు తిరుపతి కొండపయిన రేడియో కేంద్రము ఓపెన్ చేయాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను

శ్రీ యస్ వి సుబ్బారెడ్డి —అధ్యక్ష, మన ఆర్థిక మంత్రిగారి బడ్జెటు అంతెలగారడిగా ఉంది తెలంగాణా బాక్‌వర్డు ఎరియా కాబట్టివారికి సౌకర్యాలు కలుగ చేయాలనడములో ఎవరికిబాధ లేదు కాని ఆంధ్రకు అన్యాయం చేయవద్దని కోరుతున్నాను రాయలసీమ బాక్ వర్డు ఏరియా కాబట్టి రాయలసీమకు డెవలప్‌మెంట్ బోర్డువేశారు ఆ కమిటీ నేతిబీరకాయలాగ ఉన్నది నెతిబీరకాయలో నెయ్యి ఎంత ఉన్నదో ఆ కమిటీ పవర్సు అలాగ ఉన్నాయి ఈ సంవత్సరం నాలుగు కోట్ల రూపాయలు రాయలసీమ డెవలప్‌మెంట్ బోర్డుకు ఇచ్చారు ఇందులో ఎస్టాబ్లిష్‌మెంట్‌కు ఒక కోటి రూపాయలు పోతాయి ఆ మిగిలిన మూడు కోట్ల రూపాయలతో రాయలసీమ అభివృద్ధి చెందదు రాయలసీమకు రోడ్లు లేవు నీటి సౌకర్యాలు లేవు ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు ఆ మూడు కోట్ల రూపాయలతో డెవలప్‌మెంట్ బోర్డు ఏమీ సాధించలేదు రాయలసీమ డెవలప్‌మెంట్ బోర్డుకు ఆర్థికవనరులు సమకూర్చాలి ప్రభుత్వం డబ్బు లేదంటారు బెగ్ బారో ఆర్ స్టీల్ అనే ఇంగ్లీషు సామెత ఉంది అప్పులు తేవాలి కేంద్ర ప్రభుత్వాన్ని ఆర్థించాలి లేక పోతే ఎలాగయినా దొంగతనంగానయినా శ్రమపడి డబ్బు సమకూర్చి క్షామనివారణకు తోడ్పడాలని కోరుతున్నాను కె సి కెనాలులో జనవరి-డిశంబరు నెలలలో నీరు ఉండదు అది ముఖ్యమయిన కాలవ కుందు నదిపయిన రిజర్వాయరు

కట్టినట్లయితె నీరు సప్లయి చేయవచ్చు కె సి కెనాలుకు చాలెన్ సింగ్ రిజర్వాయరు కుందు పయిన నిర్మించి ఎక్కువగా సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను ఇప్పుడు రెండవ కార్యక్రమం నీరు ఇవ్వాలంటే ప్రభుత్వంవారు బుజ్జగించి బుజ్జగించి ఇస్తున్నారు 10 వేల ఎకరాలకు అడిగితే 2 వేల ఎకరాలకు మాత్రమే ఇస్తున్నారు ఆలాకాకుండా ఈ చాలెన్సింగు రిజర్వాయరును బట్టి కనీసం 10 వేల ఎకరాలకు కె సి కెనాలుకు రెండవ కార్యక్రమం నీరు సప్లయి చేయడానికి వీలు అవుతుంది అలాగ ఖమ్మం జిల్లా ఆళ్ళగడ్డ తాలూకాలో కొన్ని చెరువులు మరమ్మత్తు లేకుండా పడి ఉన్నాయి బీడిపోలు చెరువు, రావుల్లి చెరువు గోయిలకుంట్ల అనే మూడు చెరువులు మరమ్మత్తు చేస్తే కనీసం 15 వేల ఎకరాలకు నీటిపారుదల వచ్చే అవకాశం ఉంది అది వెనుకబడిన ప్రాంతము వర్షాధారం మీద ఆధారపడి రైతులు సంతు పండక నానా ఇబ్బందులు పడుతున్నారు కనీసం ఈ మూడు చెరువుల మరమ్మత్తులు ప్రారంభించి త్వరగా పని పూర్తి చేయించాలని మీ ద్వారా కోరుతున్నాను మన ప్రభుత్వంవారు ప్రజలకు చేసిన వైద్య సహాయం చూస్తే నవ్వాలో, ఏడవాలో తెలియడం లేదు ప్రతి తాలూకాలో ఒక ఆసుపత్రి ఉంది అందులో మందులు ఉండడం లేదు మంచిలు ఉంటే డాక్టర్లు ఉండడంలేదు మనకు స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 25 సంవత్సరాలు అయినప్పటికి కనీసం ప్రజలకు వైద్య సౌకర్యాలు కూడా అందుబాటులో లేకుండా ఉన్నాయంటే చాలా శోచనీయమైన విషయం కనుక ప్రభుత్వం ప్రతి తాలూకా హెడ్ క్వార్టర్సుకు 25 బెడ్సుతో ఒక హాస్పిటలును స్థాపించాలి అందులో లేకుండా ఒక లేడీ డాక్టరును నియమించాలని మీ ద్వారా నేను మనవిచేస్తున్నాను

The House then adjourned to meet at four of the clock

The House reassembled at Four of the Clock
(Mr Speaker in the Chair)

Annual Financial Statement (Budget) for 1972-73

GENERAL DISCUSSION—Contd

(శ్రీ ఎం నాగిరెడ్డి —అధ్యక్షా, ఈ బడ్జెటు ఏదో సోషలిస్టు నమూనాలో తయారు చేస్తామని, మేము అంతా కూడ పెద్ది రెడికల్ చేంజస్ దేశములో తేబోతున్నాము, మన ఆంధ్ర దేశానికి పురోభివృద్ధి తీసుకురావడానికి కంకణము కట్టుకొన్నాము అనేటటువంటి దశలో ఈ బడ్జెటును ఆర్థికమంత్రిగారు ప్రవేశపెట్టారు ఈ బడ్జెటులో ఎలాంటి నూతనత్వము ఏమైనా ఉన్నదా, ఇదేమైనా సోషలిస్టు సమాజానికి దోవ తీసేటటువంటిదిగా ఉన్నదా? మొత్తము ఈ బడ్జెటు అంతా అంకెల గారడీగా నిండి ఉండడము వాల్యూమినస్‌గా తలక్రిందకు దిండు పెట్టుకొనేదానికి సరిపోయేటట్లు తయారుచేశారు వాటన్నింటిని పరిశీలిస్తే పే లవ్ ఆఫీసర్సు, పే ఆఫ్ ఎస్టేబ్లిష్‌మెంటు కంటింజెన్సీస్సు, వాళ్ల జీతాలు అనేటటువంటివి తప్పితే, మనము గత 2, 3 సంవత్సరాలలో ఏ కార్యక్రమాలు చేస్తామో వాటిని ఎంతవరకు పూర్తి చేశాము, ఇంకా స్పిల్ ఓవర్ వర్కు ఏమైనా ఉన్నాయా, వచ్చే సంవత్సరం ఏమి పనులు చేయబోతున్నాము, ఎంత కేటాయించాము అని చూచినట్లయితే ఎక్కడ కూడ

మచ్చుకు కూడ ఏమీ కనపడదు మొత్తము అంతా అంకెలతోటి నిండి ఉంటాయి సోషలిస్టు బడ్జెటు అంటున్నారు అది అయినా కాకపోయినా, ఆ లరహా కూడ ఇందులో ఏమీ కన్పడడంలేదు స్వరూపములో మాత్రము ఊరికె అంకెల గారడీగా లేకపోతే బార్డర్ ఓవర్ ఫిగర్స్ ఇచ్చినటువంటి బడ్జెటుగా ఉన్నది ఈవేళ ఆంధ్ర దేశము ఎంతో అభివృద్ధి చేయాలి అనేటటువంటి పరిస్థితిలో గత సంవత్సరము 70-71 కి ఈ బడ్జెటులో 105 కోట్లు పెట్టి ఈ సంవత్సరము 96 కోట్లకు కుదించారు పోనీ తగ్గించినటువంటి పద్దులైనా అనవసరమైన పద్దులూ అనుకొంటే కాదు రాష్ట్ర అభివృద్ధి, ఉత్పత్తికి అవసరమైనటువంటివి కావా అని మాచిన్లయితే ఈ తగ్గించినటువంటి పద్దులన్నీ కూడ, కోఆపరేషన్ క్రింద 1 50 కోట్లు ఇరిగేషన్ క్రింద 3 89 కోట్లు విద్యుచ్ఛక్తి క్రింద 3 కోట్లు మొత్తము ఎనిమిదన్నర కోట్లు ఈ పద్దులన్నీ రాష్ట్రాభివృద్ధికి అవసరమైనటువంటివి విద్యుచ్ఛక్తి కావాలి ఇరిగేషన్ సదుపాయాలు ఇంకా పెరిగినిదే దేశములో, రాష్ట్రములో కరువు పరిస్థితులు పోవు అనేటటువంటి పరిస్థితులలో ప్రధానమైనటువంటి ఉత్పత్తికి సంబంధించినటువంటి ఈ మూడు పద్దులలోను తగ్గించారు ఎందుకు తగ్గించేస్తున్నారు ? ఒకవైపు డెవలప్మెంటల్ ఎకానమీలో ఏ ప్రభుత్వం కూడ కేటాయింపులతో సరిపోవు ఇంకా ఎక్కువ కావాలని కోరుతూ ఉండడము డిఫిసిట్ బడ్జెటు అయినా సరే తయారుచేసుకొని రాష్ట్రములో అభివృద్ధి చేసుకోవాలి అని మనము అనుకొంటున్నాము కాని ఈ డెవలప్మెంట్ ఎకానమీకి లయారుచేసినటువంటిదిగా ఉన్నదా ఈ బడ్జెటు అంటే ఆ రూపములో ఆ రంగం అవసరాలను తీర్చేదిగా లేదని స్పష్టంగా కనపడుతున్నది పోనీ కేటాయింపుల విషయం చూడండి గడచిన కాలంలో రాష్ట్రములో మేము అభివృద్ధిని తీసుకువచ్చినాము, గ్రీన్ రెవెల్యూషన్ తీసుకవచ్చామని అంటున్నారు నేను మంత్రిగారిని సూటిగా అడుగుతున్నాను ఎన్ని టన్నులు ఎక్కువ పండించినాము. ఎక్కడ ఎన్ని గ్రామాలకు విద్యుచ్ఛక్తి ఇచ్చాము బ్యాక్వర్డ్ కమ్యూనిటీసుకు ఎంత అభివృద్ధి చేశాము అని ఈ హౌసును కాన్ఫిడెన్సులోకి తీసుకొని చెప్పమంటున్నాను ఎవరు ఎందుకు అసమర్థతో ప్రవర్తిస్తున్నారు ఇది చెప్పవలసియుంటుంది గత సంవత్సరము కేటాయించిన పద్ధతిలో అది చాలదు అనుకొంటున్నప్పుడు, 71-72 కు రివైజ్డ్ అలాట్మెంటు చేసినటువంటి పద్దులలో కూడ ఖర్చుపెట్టలేనటువంటి అసమర్థతగా ప్రభుత్వము లయారైంది అనేటటువంటిది స్పష్టంగా కనపడుతుంది ఏదో 1 2 పద్దులలో మేము ఖర్చు పెట్టలేకపోయాము ఫలానా కారణాలవల్ల అంటే అర్థం చేసుకోవచ్చు కాని ఏ పద్దులోనైనా సరే కేటాయింపుకు సరిపోయేటటువంటి మొత్తము ఖర్చుపెట్టగలుగుతున్నదా ఈ ప్రభుత్వము? మంత్రుల సంఖ్య పెరుగుతూ ఉన్నది మూడు రోజులకొకసారి ఢిల్లీకి పోతున్నారు. లేకపోతే మేము సోషలిస్టు సమాజము నిర్మిస్తున్నామని అంటున్నారు ఒక్కొక్క పద్దును మంత్రిగారి దృష్టికి తీసుకొనివస్తున్నాను. వ్యవసాయము, ఉత్పత్తికి సంబంధించినటువంటి పద్దులో చూస్తే, వ్యవసాయోత్పత్తి, సాయిల్ కన్సర్వేషన్ ఆయకట్టు అభివృద్ధి పశుగణాభివృద్ధి, ఈ నాలుగు అయిటమ్సు క్రింద 71-72 లో రూ 5,42,34,000 కేటాయిస్తే 3,74,56 000 మాత్రము ఖర్చుపెట్టారు ఎందుకు 167 లక్షలు ఖర్చు పెట్టలేక పోయినారు ? దేశములో ఇరిగేషన్ సదుపాయములన్నీ కలుగజేశారా ? రైతాంగానికి

చేయవలసిన కార్యక్రమాలు అన్నీ పూర్తి అయిపోయినాయా ? ఎందుకు మిగలవలసి వచ్చింది. కోఆపరేషన్‌లో రూ 2 7 50,000 లు కేటాయిస్తే, రూ 265 లక్షలు మాత్రము ఖర్చు పెట్టారు ఇక స్వల్ప వ్యవధి అప్పుల విషయంలో, రైతులు ఆప్పులు లేవు అని గోలచేస్తున్నారు, ఇంకా ఎక్కువ కేటాయింపు జరగాలంటున్నాము ఆట్లాంటి స్వల్ప వ్యవధి అప్పుల క్రింద 32 లక్షలు కేటాయిస్తే 27 లక్షలు, 91 వేలు మాత్రము ఖర్చు పెట్టారు తరువాత మేజర్ మరియు మైనర్ ఇరిగేషన్‌కు ఒకవైపు డబ్బులు లేవని చెప్పుతున్నారు నాగార్జునసాగర్‌లో రిట్రెంచ్ చేస్తున్నాము మరి ఈ మేజర్ అండ్ మైనర్ ఇరిగేషనుకు గత సంవత్సరము 708 లక్షలు, 75 వేలు కేటాయిస్తే 642 లక్షలు, 30 వేలు మాత్రము ఖర్చుపెట్టేటటువంటి దురదృష్టమైన టువంటి ప్రభుత్వము క్రింద లయారైంది విద్యుచ్ఛక్తి బెలమెల అటువంటి ప్రాజెక్టుల క్రింద 215 లక్షలు కేటాయిస్తే 189 లక్షలు చిల్లర ఖర్చు పెట్టారు, ఇండస్ట్రియల్ డెవలప్మెంటు కార్పొరేషన్ క్రింద 50 లక్షలు కేటాయిస్తే 43 లక్షలు చిల్లర ఖర్చు పెట్టారు. మినరల్ డెవలప్మెంటు క్రింద 3 లక్షలు 22 వేలు కేటాయిస్తే, 2 లక్షలు 60 వేలు ఖర్చు పెట్టారు ఇక రోడ్డు అండ్ ట్రాన్స్‌పోర్టు రోడ్లు లేవు కమ్యూనికేషన్లు లేవు అని మనం అనుకొంటూ ఉంటే దానిక్రింద 293 లక్షలు కేటాయిస్తే, 270 లక్షలు ఖర్చు పెట్టారు ఇక టెక్నికల్ ఎడ్యుకేషన్ సాంకేతిక విద్య అభివృద్ధి చేయాలని అనుకొంటూ దానిక్రింద 37 లక్షలు కేటాయిస్తే 25 లక్షలు, 16 వేలు మాత్రము ఖర్చు పెట్టాడు తరువాత వైద్యము రాష్ట్రములో ఇంకా హాస్పిటల్సు పెంచాలని దేశమంతా గోలపెడుతూ ఉంటే మెడికల్ అండ్ మాడర్న్ మెడిసెన్ క్రింద 76 లక్షలు, 26 వేలు కేటాయిస్తే, 57 లక్షలు, 20 వేలు మాత్రము ఖర్చు పెట్టారు ఇండియన్ మెడిసెన్ అంటే తరువాత రాష్ట్రములో అనారోగ్యము పెరుగుతుందని చెప్పటం ఆరోగ్యము అభివృద్ధి చేయాలంటూ, పబ్లిక్ హెల్త్ క్రింద 40 లక్షలు కేటాయిస్తే, 31 లక్షలు 59 వేలు ఖర్చు పెట్టారు అర్బన్ వాటర్ సప్లయి–హైదరాబాదు పట్టణంలోను, ఏ పట్టణములో చూచినా వాటర్ సప్లయి లేదంటున్నారు, కేటాయింపుకు డబ్బు లేదంటున్నారు కాని అటువంటి అర్బన్ వాటర్ సప్లయిక్రింద 160 లక్షలు 80వేలు కేటాయిస్తే, 76 లక్షలు, 72 వేలుమాత్రము ఖర్చు పెట్టారు హైదరాబాద్ వాటర్ సప్లయి విషయం చూడండి ఎవరూ ఆపోజిషన్ వారేకాదు, ప్రభుత్వ పక్ష సభ్యులుకూడ హైదరాబాదులో నీటి కొరత ఉందని గొడవ చేస్తుంటే, మంజీరా ప్రాజెక్టుకు హైదరాబాదు సిటీకి కోటి రూపాయలు శాంక్షన్ చేస్తే అందులో85 లక్షల రూపాయలు మాత్రమే ఖర్చుపెట్టారు ఇక రూరల్ వాటర్ సప్లయి విషయంలో ప్రతి రోజు మంచినీటి కరువు ఉందని, డ్రాట్‌కండిషన్స్ ఉన్నవని, వాటర్ స్కార్సిటీ ఉందని చెబుతుంటే–ఇటువంటి గ్రామీణ నీటి సరఫరాకు 173 లక్షల 25 వేలు కేటాయిస్తే, 166 లక్షల 47 వేలు మాత్రమే ఖర్చుపెట్టారు ఇక ఇండ్ల నిర్మాణం గురించి–అన్ని ఇండ్లు కడతామని, ఇన్ని ఇండ్లుకడతామని ప్రతి రోజు చెబుతున్నారు ఉన్న ఇండ్లు చాలటంలేదని, ఇంకా కాలనీస్ మాకు కావాలని గోల పెడుతున్నాము అటువంటి ఇండ్ల నిర్మాణానికి 2 కోట్ల 27 లక్షల రూపాయలు కేటాయిస్తే 211 లక్షలు మాత్రమే ఖర్చుపెట్టినాము షెడ్యూల్డ్‌కాస్టు,

బాక్‌వర్డ్ క్లాసెస్‌కు మేమే గుత్తకు తీసుకున్నామని షెడ్యూల్డుకాస్టు బాక్‌వర్డు క్లాసెస్ షెడ్యూల్డు ట్రయిబ్స్‌ను అభివృద్ధిచేయటానికి మేము ముందుకు వెళ్లటానికి తయారుగా ఉన్నామని పేపర్స్‌లో, అసెంబ్లీలో చెబుతున్నటువంటి యీ మంత్రివర్గం-ప్రభుత్వ లెక్కల ప్రకారమే-ఎన్ని ఇండ్లుకట్టించటానికి మొదలు పెట్టారంటే-13,915 ఇండ్లకు పునాదులకు గుంటలు తీశారట 1 379 ఇండ్లు మాత్రమే పూర్తి అయ్యాయట 13 వేల చిల్లర ఇండ్లకు, అందుకు పదిరెట్ల ఇండ్లకు పునాదులు తీశారిట ఈ వర్షాలకు పునాదులు పూడిపోతాయి షెడ్యూల్డు ట్రయిబ్స్ కొరకు 126 లక్షలు కేటాయిస్తే 120 లక్షలు మాత్రమే ఖర్చుపెట్టారు ఇదే విధంగా సోషల్ వెల్‌ఫేర్‌కు కాస్టు ట్రయినింగ్‌కు కేటాయించినదానికంటె తక్కువ ఖర్చుపెట్టారు విచిత్రమేమిటంటే-ఇదివరకు ఇక్కడ ముఖ్యమంత్రులంతా ఆంధ్రులు ఉండి తెలంగాణాను సవతిబిడ్డలుగా చూస్తున్నారని, పనులు చేయటంలేదని చెప్పటం జరిగింది, దానిమీద చాలా గొడవ అయినది తెలంగాణావారు ముఖ్యమంత్రిగా వస్తే చాలావరకు అంతా బాగు అవుతుందని ఎవరైనా అనుకొంటే-మంత్రులు మారినంత మాత్రమున, మంత్రుల సంఖ్య పెరిగినంత మాత్రమున ఏమీ కాలేదు గత సంవత్సరం తెలంగాణాకు సంబంధించి వారు ఇక్కడ ముఖ్యమంత్రిగా అధికారంలో ఉంటే-తెలంగాణా స్పెషల్ డెవలప్‌మెంట్ స్కీమ్సుకు 1141 75 లక్షలు కేటాయిస్తే దురదృష్టవశాత్తు 1100 లక్షలు మాత్రమే ఖర్చుపెట్టారు ఇంకా 41 లక్షలు యీ ప్రభుత్వానికి మిగిలిపోయింది సెంట్రల్ సెక్టార్ స్పాన్సర్డు స్కీమ్సుకింద 387 లక్షల 76 వేలు మనకువస్తే 347 లక్షలు మాత్రమే ఖర్చుపెట్టారు ఏ కేటాయింపులైనా, కంప్లిట్‌గా ఖర్చుచేసిన పద్దు ఒకటి అయినా ఉన్నదా అంటే లేదు ఇరిగేషన్ పద్దుల కేటాయింపులు పవర్ పద్దులు, షెడ్యూల్డుకాస్టు, ట్రయిబ్స్ పద్దు మైనర్ ఇరిగేషన్ పద్దు, వెటర్‌నరీ పద్దులు-వీటికి కేటాయించబడిన కేటాయింపులు పూర్తిగా ఖర్చుపెట్టలేదు ఒక్క ఫారెస్టు పద్దు, చేపల పద్దు కంప్లిట్‌గా ఖర్చుపెటారు వలసు ఇచ్చినా, ఇవ్వక పోయినా-వాళ్ళుకొంటే ఖర్చవుతుంది ఫారెస్టులో చెట్లు నాటినా నాటకపోయినా డబ్బు ఖర్చవుతుంది ఒక్క చేపలు, ఫారెస్టు పద్దులు తప్ప ఇంక ఏ పద్దులోను కంప్లిట్‌గా ఖర్చుపెట్టలేదంటే ఇది యీ ప్రభుత్వం యొక్క అసమర్థత లేక వేరుకాదు ఈ ప్రభుత్వానికి అధికారులను ఎందుకు యీ డబ్బు ఖర్చుపెట్టలేకపోయారని అడగగలిగిన దమ్ము శక్తి, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే మనస్తత్వం లేదనే స్పష్టమవుతున్నది పోనీ ఈ డబ్బు అంతా ఖర్చుపెట్టలేకపోయినా-మన రాష్ట్రం దేశంలోని అన్ని రాష్ట్రాల కన్నా ఎక్కువగా అభివృద్ధి అయిందని, మన రాష్ట్రంలో ఇంక చేయవలసిన పనులు లేవని అనుకొందామా ? అంటే—అన్ని రాష్ట్రాలకంటె మనం అన్ని విషయాలలో వెనుకబడి ఉన్నాము భారతదేశంలోని అన్ని రాష్ట్రాలకంటె మన రాష్ట్రం అక్షర క్రమంలో ఫస్టు ఉండటం తప్పితే మిగతా విషయాలలో మనం పన్నెండవవాళ్లంగానో, 10 వ వాళ్లంగానో, లాస్టుగానో, లాస్టు బట్ వన్ గానో ఉన్నాము తప్ప మరొకటి లేదు నేను ప్రభుత్వం ప్రకటించిన లెక్కలు మనవిచేస్తున్నాను ప్రభుత్వం—హేండ్ బుక్ ఆఫ్ స్టేటస్టిక్స్ ఆంధ్రప్రదేశ్-1970-71 అని ప్రకటించారు ఇవాళ దేశంలో డెవలప్‌మెంటల్‌వర్క్స్ కిందనూ డెవలప్‌మెంటల్‌వర్క్స్ క్రింద ఖర్చు పెట్టే మొత్తంలో ఆంధ్రదేశం ఎక్కడ ఉన్నదన్నది చూస్తే-అన్నిటికంటె లాస్టులో

ఉన్నది టోటల్ డెవలప్‌మెంటల్ ఎక్స్‌పెండీచర్ 62 కోట్లు, టోటల్ నాన్ డెవలప్‌మెంటల్ ఎక్స్‌పెండీచర్ 92 9 కోట్లు మొత్తం 154 9 కోట్లు ఖర్చు అయితే మొత ం ఖర్చు అయిన దానిలో డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ క్రింద రాష్ట్రం ఖర్చుపెట్టినటువంటిది చూస్తే మనం 40 పర్సెంట్‌లో ఉన్నాము ఏ ఒక్క రాష్ట్రంలో చూచినా 50,60 పర్సెంట్ ఉన్నది అన్నింటికంటె కేరళ 67 7 పర్సెంట్ డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ క్రింద ఖర్చుపెట్టింది డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ క్రింద అన్ని రాష్ట్రాలకంటె తక్కువ ఖర్చుపెట్టింది దురదృష్టవశాత్తు ఆంధ్రప్రదేశ్ అన్నది స్పష్టంగా కనబడుతున్నది డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్‌లో అన్ని రాష్ట్రాలకంటె మనం తక్కువలో ఉన్నాము, ఎర్ కేపిటా ఫ్యాక్టరీ ఎంప్లాయిమెంట్ ఎంత ఉన్నది, దానికి పర్‌కాపిటా మన రాష్ట్రంలో ఎంత పస్తుంది అన్నది చూస్తే ఆ విషయంలో కూడ మనం చాలా తక్కువలో ఉన్నాము Per capita value added by manufacturer in rupees ఎర్ కేపిటా మహారాష్ట్రంలో 96 2 పర్సెంట్, మన రాష్ట్రానికి 13 2 మనకంటె దరిద్రులు రాజస్థాన్ జమ్మూకాశ్మీర్ తప్ప మిగతా రాష్ట్రాలన్నింటిలో 1965 లెక్కలు ప్రకారం మాసినపుడు పర్ కేపిటా దేశం జరిగే ఉత్పత్తిలో పెరిగినటువంటిది చూసినట్లయితే మనం లాస్టులో ఉన్నాము ఒక్క రాజస్థాన్ జమ్మూ కాశ్మీర్‌కంటె మహారాష్ట్ర 96 2 వెస్టు బెంగాల్ 90 4 గుజరాత్ 60 7. మధ్యాసు 41.3 ఈరకంగా మిగతా అన్ని రాష్ట్రాలలో పెరుగుదల ఉంటే మనం మాత్రం 13 2 పర్సెంట్‌లో ఉన్నాము పర్ కేపిటా పెరిగినటువంటి ఆదాయం చూసినా చాలా తక్కువలో ఉన్నాము భారతదేశం మొత్తంమీద అన్ని రాష్ట్రాలలో పెరిగినటువంటి ఎర్ కేపిటా 0 7 పర్సెంట్ ఉంటే ఆంధ్ర 13 2 పర్సెంట్ అన్నది మనకు స్పష్టంగా కనబడుతున్నది ఆరోగ్యానికి సంబంధించి భారత దేశంలో యావరేజ్ అన్ని రాష్ట్రాలలో ఎచ్చేటటువంటి నంబర్ ఆఫ్ బెడ్స్ ఫర్ లాక్ ఆఫ్ పాపులేషన్ ఒక లక్ష పాపులేషన్‌కు మంచాలు పడకలు 57 ఉంటే దురదృష్టవశాత్తు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నవి 51 మనకంటె ఒకటి రెండు రాష్ట్రాలలో తప్ప అన్ని రాష్ట్రాలలో ఎక్కువ ఉన్నవి మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ సైడ్ మనం ఏమాత్రం అభివృద్ధి చెందలేదు. విద్య విషయంలోకూడ మనం చాలా వెనుకబడి ఉన్నాము ఈ గవర్నమెంట్ ఇచ్చిన కంపారిటివ్ స్టాటస్టిక్స్‌నుంచి వారు చేసిన రిమార్క్ చదువుతాను యావరేజ్ 24 2 పర్సంటేజ్ ఉంటే దానిక్కైనా మనం వచ్చామా అంటే లేదు మనం 21 2 పర్సంట్‌తోనే ఉన్నది మేల్స్, ఫిమేల్స్ విషయంలోకూడ ఆ రకంగా డిస్‌ప్రపోర్షన్ ఉంది అన్నది చూస్తున్నాము కమ్యూనికేషన్స్ బ్రహ్మాండంగా పెరిగినాయా అంటే అవి కూడ అన్ని రాష్ట్రాల కంటె వెనకబడి, చాల అధ్వాన్న పరిస్థితిలో ఉన్నాము అని చెప్పకతప్పదు. The total black topped road mileage maintained by Public Works Department and local bodies in the Indian Union amounted to 1 36 lakh kilometers Of this, as much as 11 6% was in Tamil Nadu followed by Mysore 9 4%, Andhra Pradesh 9 1% మన కంటె చాల తక్కువ ఏ ఒకటి రెండు రాష్ట్రాలో ఉన్నాయి తప్ప మరొకటి ఏమి లేదు అవి చాల చిన్న రాష్ట్రాలు సిమెంటు చేసినవి చూస్తే మనవి యింకా అధ్వాన్నం Of the

total cement concrete roads maintained by Public Works Department and Local Bodies as much as 22 6% was in Maharashtra followed by Gujarat 22 1% Uttar Pradesh 12% Mysore 1 5% Tamil Nadu 11 1% and Andhra Pradesh 9 8% కాబట్టి సిమెంట్ రోడ్స్ విషయంలో యింకా అధ్వాన్న పరిస్థితిలో ఉన్నాము The total water bound macadam roads maintained by Public Works Department and Local Bodies as on 31st March 1965 was 1 · lakh kilometers of which 16 7% was in Tamil Nadu as against Mysore 14 0, Maharashtra 13 8% and Andhra Pradesh 11 5% రోడ్ల పొడవు చూసినప్పుడు కూడ మనం అన్ని రాష్ట్రాల కంటె తక్కువే సిమెంట్ రోడ్స్ చూసినా తక్కువే బ్లాక్ టాప్ చేసిన రోడ్స్ తక్కువే మునిసిపాలిటి రోడ్స్ లోకల్ బాడీస్, పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్‌లో చూసినా అదే పరిస్థితిలో ఉన్నాము కాబట్టి కమ్యూనికేషన్స్‌లో కూడ అన్ని రాష్ట్రాల కంటె తక్కువలో ఉన్నాము ఎంప్లాయిమెంట్ ఫాక్టరీస్ వాటి విషయంలో మనం ఏమైనా అభివృద్ధిఅయినామా ఈ మధ్యకాలంలో అని చూపినట్లయితే దానిలోకూడ చాల అధ్వాన్న మయిన పరిస్థితి ఉంది Out of the 12,223 factories registered (employing 50 or more workers with power or 100 or more workers without power) in the Indian union in 1964, 693 factories forming 5 7% of the total were in Andhra Pradesh as against 21% in Maharashstra, 15 1% in West Bengal, 8 9% in Gujarat, 8 6% in Tamil Nadu and 6 7% in Uttar Pradesh ఫాక్టరీస్ కట్టడంగాని, వాటిలో ఎంప్లాయిమెంట్ ఫెసిలిటీస్ కలిగించడంలో నిరుద్యోగం పోగొట్టే దానిలో చూచినాగాని అన్ని రాష్ట్రాలలో కంటె వెనకబడే ఉన్నాము వేజెస్ శాలరీస్ చూస్తే "The total number of persons employed in the above factories in Andhra Pradesh formed 5 5% out of the total of 3 8 millions in the Indian Union as against 21 7% in West Bergal 19 8% in Maharashtra, 8 5% in Gujarat, 8 3% in Tamil Nadu and 7 2% in Uttar Pradesh ఈ రకంగా ఎంప్లాయిమెంట్‌లో చాల తక్కువ ఫాక్టరీస్ నిర్మాణంలో తక్కువ వేజెస్ విషయం వస్తే చాల అధ్వాన్నమైన పరిస్థితిలో ఉన్నాము అని చెప్పక తప్పదు సోర్సెస్ ఆఫ్ రెవెన్యూ వచ్చేటప్పటికి పన్నులు లాగడంలో మాత్రం మన ప్రభుత్వానికి మించిన ప్రభుత్వం యింకే రాష్ట్రంలో లేదని చెప్పవచ్చు ప్రపంచంలో కూడ లేదని చెప్పవచ్చు ఎంప్లాయిమెంట్ చూపడంలో అన్నిటికంటె తక్కువ రైతుల మీద ఎక్సైజ్ డ్యూటీస్ అనే పేరుతో పన్నులు వేసేది టోటల్ పర్సంటేజ్ చూస్తే–సోర్సెస్ ఆఫ్ రెవెన్యూ ఆంధ్రప్రదేశ్ 10 3 పర్సంట్, ఉత్తరప్రదేశ్, పంజాబ్ రెండు రాష్ట్రాలు తప్ప భారతదేశంలో ఉండే అన్ని రాష్ట్రాల కంటె పన్ను విధించడంలో పన్నులు లాగడంలో మన భగవంతరావుగారు ఫస్టు మన పి వి నరసింహారావుగారు ఫస్టు వీరికి ముందు ఉన్నటువంటి బ్రహ్మానందరెడ్డిగారు అంతకంటె ఫస్టు పన్నులు వేయడంలో మనం ఫస్టు ఉంటాము ఎమినిటీస్ కలిగించడంలో అన్ని రాష్ట్రాల కంటె మనం వెనకబడి ఉంటాము ఇవి ప్రభుత్వం యిచ్చిన స్టాటిస్టిక్స్‌ను బట్టే చెపుతున్నాను ఇతర పేపర్స్‌లో చూచి చెప్పినటువంటిది కాదు రెవెన్యూస్ వచ్చేటప్పటికి ఆలా యున్నది ఇండికేషన్స్ ఆఫ్ డెవలప్‌మెంట్‌కు వచ్చేటప్పటికి చాల అధ్వాన్నమైన పరిస్థితులలో ఉన్నాము.

శ్రీ ఇ అయ్యపురెడ్డి —ఏ పుస్తకంలో నుంచి కోట్ చేస్తున్నారు?

Sri M Nagi Reddy – Comparative Statistics of Andhra Pradesh and other States in India 1968 issued by the Bureau of Economics and Statistics, Government of A P, Hyderabad మీరు యిచ్చినదే మీ పుస్తకమే, ఇండికేషన్స్ ఆఫ్ డెవలప్‌మెంట్ చాల అధ్వాన్నంగా యున్నది అది క్లుప్తంగా చెపతాను పర్సంటేజ్ ఆఫ్ గ్రాస్ యిరిగేటెడ్ ఏరియా, గ్రాస్‌సోన్ ఏరియాచూస్తే 'The highest percentage of gross irrigated area to the gross sown area was in Tamil Nadu (44 2%) followed by Punjab (39 9%), Jammu and Kashmir (35 1%) Andhra Pradesh (29 4%) " భారతదేశంలో వ్యవసాయంలో అభివృద్ధి అవడంలో మేము ఫస్ట్ ఆంధ్రదేశానికి మించినదిలేదు గ్రీన్ రెవెల్యూషన్ తీసుకువచ్చాము బ్రహ్మాండమైన రెవల్యూషన్ తీసుకువచ్చాము బ్రహ్మాండమైన యిరిగేషన్ ఫెసిలిటీస్ కలిగించాము అని బాగా ఊదే ప్రభుత్వం

శ్రీ ఎ భగవంతరావు —కల్టివేషన్ అయిన టోటల్ ఎక్‌స్టెంట్ ఏరియా చెబితే

శ్రీ ఎమ్ నాగిరెడ్డి —టోటల్ ఎక్‌స్టెంట్ అంటే— 10 ఎకరాలు ఉన్నవాడు 5 ఎకరాలు యిరిగేషన్‌లోకి తేవడానికి ఒక ఎకరం ఒక ఎకరం విడిగా మొత్తం యిరిగేషన్‌లోకి తీసుకురావడానికి తేడా లేదా? ఆ మాత్రం మంత్రిగారికి తెలిసిఉండాలి సెంట్ పర్సంట్ టోటల్ యిచ్చారు ఒక రాష్ట్రంలో 1,000 ఎకరాలు ఉంటే 900 ఎకరాలు యిరిగేషన్‌లోకి తేవడానికి, ఒక రాష్ట్రంలో లక్ష ఎకరాలు ఉంటే 30 వేల ఎకరాలు తేవడానికి పర్సంటేజ్ చెపుతున్నాను పర్సంటేజ్‌లో ఎంతతేడా ఉన్నదో ఆలోచించాలి ఏరియా సోన్ మోర్ దేన్ వన్స్— ఒకసారి కంటె ఎక్కువ పంట నాటినటువంటి భారతదేశంలో చూసేటట్లయితే "The area sown more than once varied from 25% to 40% in the case of Uttar Pradesh, Panjab and Bihar and from 15% to 25% in the case of Assam, Jammu and Kashmir, Kerala, Tamil Nadu and West Bengal and less than 15% in the case of Andhra Pradesh లెస్ దేన్ 15 పర్సంట్ ఉన్నదనేది గమనించాలి పర్ కాపిట ఆఫ్ ఫుడ్ గ్రెయిన్స్ చూస్తే మేము ఉత్పత్తి ఎక్కువ చేస్తున్నాము అంటున్నారు The highest per capita food grain production was in Madhya Pradesh, Orissa and Punjab which varied from 260 to 266 kgs while it was 190 Kgs per head in Andhra Pradesh ప్రొడక్షన్‌లోకి వచ్చేటప్పటికి కూడ మనం చాల తక్కువలోనే ఉన్నాము ఫాక్టరి ఎంప్లాయిమెంట్ చూస్తే —The number of workers per 1,000 population employed in registered factories was highest in West Bengal (24 3) followed by Maharastra (22 8) and Gujrat (19 4) It was 6 7 in Andhra Pradesh as against All India avarage of 9 9 ఫాక్టరి ఎంప్లాయిమెంట్ వాళ్ళు 24 పర్సంట్ అయితే మనం 6 పర్సంట్‌లో ఉన్నాము లిటరేట్ విషయం చూస్తే మేము చదువు ఎక్కువ చెప్పాము అన్నారు The highest number of literates per thousand population was in Kerala (468) followed by Tamil Nadu (314), Gujrat (305) in Andhra Pradesh there were 212 literates per thousand population.

PERCENTAGE OF SCHOOL CHILDREN IN AGE-GROUP OF 5-11

On account of the variations in th actual number of persons in different age groups in Classes I to V with the expected age groups in these Classes, comparison of the percentage of children in the age groups with the number addmitted into the classes may not give a correct picture However, as mav be seen from the stetement, Tamil Nadu and Kerala covered more than cent percent of the children in the age group 5-11 while the percentage coverage was more than 90 in the case of Mysore and Maharastra , 87 5 in Gujrat, 85 2 in Punjab while it was only 75 7 in Andhra Pradesh The coverage was low in Bihar, Madhaya Pradesh and Rajasthan where it was less than 60% ఎలిమెంటరి ఎడ్యుకేషన్‌లో చూచినప్పుడు కూడ చాల తక్కువ Number of Seats per Million population in Technical Training The highest number of seats per million population in Technical Train ng at craftsmen level was in the Centrally Administered areas (402) followed by Punjab (245), West Bengal (142), Kerala (139) Maharashtra (120), Mysore (107) while it was 90 in Andhra Pradesh హాస్పటల్ బెడ్స్ సంగతి యిందాకి చెప్పాను Per capita consumption of Electricity The per capita conumpt on of Electricity in Andhra Pradesh was 26 units in 1963 as against 108 units in West Bengal, 10 / units in Punjab, 95 units in Maharashtra and 76 units in Tamil Nadu The per capita consumption of Electricity was very low in Assam (6 units) Rajasthan 20 units and Uttar Pradesh 23 units ఆ మూడు రాష్ట్రాలు తప్ప మిగతా వాటన్నిటికంటె మనం తక్కువ ఉన్నాము రోడ్సు చూడండి ఇరిగేషన్ చూడండి ఏది చూచినప్పటికికూడ మనం చాలతక్కువలో యున్నాము అని మనవిచేస్తున్నాను ఆన్నిటికంటే విచిత్రమైనది రైల్వేస్ విషయం ఈ విషయం ఇక్కడ చాలాసార్లు చర్చకువచ్చినది స్వరాజ్యం వచ్చినతరువాత, ఆంధ్రదేశంలో ఒక్క కొత్త రైలుమార్గంకూడా రాలేదు ఒక్క కొత్త రైల్వే లైను వెయ్యలేదు మిగతా రాష్ట్రాలలో కొత్త మార్గాలు వచ్చాయి, మనకంటే స్క్వేర్ మీటర్స్‌కూడా ఎక్కువ ఉన్నాయనే విషయం మీరు లెక్కలుచూస్తే వివరంగా తెలుస్తుంది, ఆలిండియాలో మనం కంపేర్ చేసి చూసుకుంటే, ఏ రాష్ట్రాన్ని పోల్చిచూసుకున్నా మనం చాలా తక్కువలో వున్నామనే విషయం యిట్టే తెలిసిపోతుంది మనం ఎక్కడయినా ఎక్కువవున్నామంటే, ముందు వున్నామంటే, అది మొన్నటి సెన్సస్ ప్రకారము- జనాభాను తగ్గించడంలో మనం ఆలిండియాలో కొంచెం తక్కువలో వున్నాం, మన మంత్రులు మాటిమాటికి వెంకటేశ్వరస్వామి దర్శనానికి పోతూవుంటారు, తమకు మంత్రిపదవి వుండేట్లు చూడమని, ఆ పని అయ్యేట్లు చూడమని, యీ పని అయ్యేట్లు చూడమని, తమవారికి ఉద్యోగాలు వచ్చేట్లు చూడమని బోడిగుళ్లు చేయించుకుని వస్తూవుంటారుతప్ప, మనరాష్ట్రం అభివృద్ధి ఆయ్యేది ఎట్లాఅనే యోచనే వారికి ఏమాత్రం పట్టదు ఆన్ని విషయాలలోను మనరాష్ట్రం చాలా వెనుకబడివున్నది, దేశంలో ఏ రాష్ట్రంతో పోల్చిచూసినప్పటికి, ఏ విషయాన్ని చూసినప్పటికి మన

రాష్ట్రం వెనుకబడివున్నదనేది లెక్కలుచూస్తే స్పష్టంగా కనబడుతూవుంటుంది రెయిన్ ఫాల్ విషయంలో కూడా మనం తక్కువలోవున్నాం, ప్రభుత్వం ఇచ్చిన లెక్కలు చూస్తేనే ఎంత విషయం తెలుస్తుంది ఆయుర్దాయం విషయంలోకూడా చూసినా, ఆలిండియా మేల్స్ సగటును 52.2 వుంటే మనది 50.6, అలాగే ఫిమేల్స్ విషయంలోకూడా తక్కువలో వున్నాం ఈ విధంగా మనం అన్నింటిలోనూ వెనుకబడివున్నాం ఈ విషయాలు నేను ఎందుకు చెబుతున్నానంటే మనం చాలా అభివృద్ధి చెందుతున్నట్లు యీ ప్రభుత్వం చెప్పడానికి ప్రయత్నిస్తూ వుంటుంది కాని వారు యిచ్చిన లెక్కలనుబట్టి చూస్తేనే మన రిపోర్ట్ ఎంత అధ్వాన్నంగా వుందో, మనం ఎంత తక్కువలోవున్నామో, మనం ఎంత వెనుకబడివున్నామో తెలుసుకోవడం కోసం చెబుతున్నాను ఇంకా అభివృద్ధి కావాలని అంటున్నారు ఈ విషయంలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రెవెన్యూ ఆఫ్ స్టేట్ ప్లాన్ చూస్తే-బోర్డ్ ఫిగర్స్ 1966-67 లో 60.33 లక్ష టన్నులు వుంటే దుర్భిక్షపరిస్థితి 70-71 వచ్చేప్పటికి 70.24 కంటే ఏమీపెరగలేదు కాని 1.16 లక్ష టన్నులు వుంటే అది 79 లోకి రగింది పోగాకు 1.79 లక్షల టన్నులుంటే 70-71 కి 1.29 లక్షల టన్నులు అయింది పంటచిషయంలో కూడా మనం చాలా వెనుకబడి వుంటున్నామనేది యీ లెక్కలనుబట్టి చూస్తే తెలుస్తుంది అలాగే కేమికల్ ఫెర్టిలైజర్స్ మొదలయినవాటి విషయంలోను మనం చాలా వెనుకబడివున్నాం దీనికి కారణమేమంటే ఒకవైపున దేశంలో ఆహారోత్పత్తి ఎక్కువచేయాలని యీ ప్రభుత్వం బాగా పూదుతున్నప్పటికీ, అంటున్న కొంతసిన సేటాయింపులుగాని, దానికోసం అవసరమైన చర్యలు తీసుకోవడంగాని చెయ్యడంలేదు ఎక్కువ ఉత్పత్తి చేయమని చెబుతున్నారేగాని, తక్కువ సదుపాయాలు యిస్తూ వుండడంవల్ల యీ పరిస్థితి ఏర్పడుతున్నది ఆలాగే, బంజరుభూముల విషయంలోకూడ చూడండి ఈ ప్రభుత్వం క్రాష్ ప్రోగ్రాం అని చెబుతున్నది ఈ ప్రభుత్వం యిచ్చిన లెక్కల ప్రకారమే క్రాష్‌ప్రోగ్రాంక్రింద మే ఆఖరునాటికి 6,91,723 ఎ రాబట్టింది ఇందులో శివాయి జమాగాని, అన్యాక్రాంత గాని, చుతిరిత్రా అనే విధాయగాపున్న భూమిని పంచడానికి యీ ప్రభుత్వం పంచడానికి వీలుసిర్వాట్లు చెసిందని నేను అడిగుతున్నాను కొత్త బిల్లు తేస్తామంటున్నారు ఇందులో ఒక విచిత్రమైన విషయమున్నది అది కూడా నేను చెప్పదలచుకున్నాను దీనికి యీ కాంగ్రెస్ అసెంబ్లీ సభ్యులనుండి ఒక కమిటీని వేశారు—లాండ్ రిఫార్మ్స్‌కు సంబంధించి. ఇందులో భూములున్న పెదల సందరినీ వేశారు లాండ్ రిఫార్మ్స్ ఎటీ, కాంగ్రెస్ రెక్టిఫైచర్ పార్టీ నుంచి నిర్ణయించిన 22 మందిలో 11 మంది పెద్ద రెడ్లు, పాగా పుల్లారెడ్డిగారు కన్వీనర్, జైపాల్‌రెడ్డి, జిన మల్లారెడ్డి, గోపగర్రెడ్డి రామచంద్రారెడ్డి, కడగారెడ్డి, చంద్ర శేఖరరెడ్డి, అయ్యపురెడ్డి ఓబులరెడ్డి, రామిరెడ్డి, యీ విధంగా పెద్ద పెద్ద లాండ్ లార్డ్స్, వెనక సిండికేట్ కాంగ్రెస్‌లో వుండి, యీ మధ్య గెలిచిన రెడ్లు వున్నారు

ఒక గౌరవ సభ్యుడు —పాయింట్ ఆఫ్ ఆర్డర్— ఇందులో పెత్తందార్లు భూస్వాములు ఎవరూ లేరు కాంగ్రెసు పార్టీ దేశంలో ఒక మార్పు తీసుకురావడానికి

ప్రయత్నిస్తున్నది కాంగ్రెసు పార్టీ గురించి క్రిటిసైజు చేయడానికి గౌరవ సభ్యులకు ఏమి అధికారం వున్నది ?

శ్రీ యం నాగిరెడ్డి — ఎవరికోసం యీ లాండ్ రిఫార్మ్స్ తీసుకువస్తున్నారో వారికి ఆ పార్టీకి చెందినవారెవరూ యీ కమిటీలో లేరు, హరిజనులుగాని, వెనుకబడిన వర్గాలుగాని, ఎవరికైతే భూములెదో, ఎవరయితే అంతరాలుగా సమాజంలో వెనుకబడిఉన్నారో వారి ఆర్థికపరిస్థితిని అభివృద్ధి చేస్తామని యీ కాంగ్రెసు ప్రభుత్వం చెబుతూ, వారికోసం యీ భూసంస్కరణలు తీసుకువస్తామని చెబుతూ ఆ కమిటీలో మాత్రం వారికి సంబంధించి ఎవరినీ వేయకుండా పెద్దపెద్ద లాండ్ లార్డ్సును వేస్తే ఏమనుకోవాలని నేను అడుగుతున్నాను భూస్వాములను భూస్వామ్య మనస్తత్వం గలవారినే ఇందులో ఎందుకు వేయ్యాలి ? కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీలో హరిజనులు లేరా వెనుకబడిన వర్గాలకు ప్రాతినిధ్యం ఏహించలేదా లేరా ? మీకే గనుక నిజంగా నిజాయితీతో దీనిని అమలుజరుపాలనే ఉద్దేశమే గనుక వుంటే, భూమి నిజంగా అవసరమైన వర్గాలనుండి వచ్చిన వారిని, వారికి నిజంగా అభివృద్ధి జరగాలని వాంఛించే మనస్తత్వం వున్నవారిని యిందులో వెయ్యాలి

శ్రీ అయ్యపురెడి — అన్ పాయింట్ ఆఫ్ ఆర్డర్, నాగిరెడ్డిగారు మా పేరంటే బడా భూస్వామి ఆ పార్టీలో కూడా బడా భూస్వాములున్నారు

శ్రీ వి సత్యనారాయణ — ఆ మనస్తత్వం వున్నవారు, ఆ వర్గంవారు గాక, నిజంగా ఎవరి అభివృద్ధినైతే ఆశించి యీ సంస్కరణలను అమలుజరుపుతామంటున్నారో ఆ వర్గంనుండి రిప్రజెంటేషన్ లేదని వారు చెబుతున్నారు

మిస్టర్ స్పీకర్ — 11 మంది పెద్దలకు పన్నెండోరెడ్డి జవాబు చెబుతున్నారని వారి ప్రశ్న

శ్రీ కుడుచూడి ప్రభాకరరావు — ఇందులో పెద్దలు వుండవచ్చు ఇతరులుకూడా వుండవచ్చు ఇతరులుకూడా వున్నారు వారు పేరు చివర రెడ్డి అని వుండడం మహా పాపంగా చెబుతున్నారు

శ్రీ యం నాగిరెడ్డి — నేను కాస్టు అని చెప్పడంలేదు ఆ మెంటాలిటీ, ఆ సైకాలజీ నిజంగా వారికి అభివృద్ధి జరగాలనే మనస్తత్వం వున్నవారిని వెయ్యాలని చెబుతున్నానుగాని, అందుకు బాధపడవలసిన అవసరంలేదు మొత్తంమీద మన ఖర్చు సక్రమంగా పెట్టాలనేది ఉండాలి మనం కేటాయించిన మొత్తాంతో ఆల్ ఇండియా ఏవరేజి లెవెలును రీచ్ కావాలన్నప్పటికీ కూడా యింకా ఎంతో చేస్తేగానీ కాదు ఇందులో కుష్కదండుగ పద్దులు అనేకం ఉన్నాయి అనేకసార్లు ఇక్కడ వస్తున్నాయి గవర్నరు, లెజిస్లేటివు కౌన్సిలు రాజ్యసభ — ఇటువంటివన్నీ ఎందుకు ? వీటిని రద్దు చేయడానికి పూనుకొంటున్నారా ? డిపార్టుమెంటులు ప్రజలకు అనుకూలంగా ఉంటున్నాయా ? రెవిన్యూ డిపార్టుమెంటు — గ్రామాలలో ముసిసబు, కరణం రెవిన్యూ యిన్స్పెక్టరు, తహసీల్దారు డెప్యూటీ కలెక్టరు, కలెక్టరు ఆపైన రెవిన్యూబోర్డు, సెక్రటేరియట్, ఆ పైన మంత్రిగారు, ఇవన్నీ ఎందుకు ? ప్రజలకు కాగితం రావాలంటే

ఎన్నున్నదా ? అవసరమైతే తక్కువ విస్తీర్ణం గల తాలూకాలుగా, జిల్లాలుగా చేయాలి కానీ ఇంతమంది ఎందుకు ? బి డి ఒ తహసీల్దారు ఒక కేడరు డి ఆర్ ఒ, డెప్యూటి కలెక్టరు, కలెక్టరు, రెవిన్యూబోర్డు యివన్నీ ఎందుకు ? ఊరకే కాగితాలు ఫార్వార్డెడ్, సబ్మిటెడ్ ట్రాన్స్మిటెడ్, రీ ట్రాన్స్మిటెడ్ ఆనడం తప్ప ఆర్ డి ఒ లకు గానీ రెవిన్యూ బోర్డుకుగానీ ఏమి అధికారాలున్నాయి ? ఇంత తలబరువు ఎడ్మినిస్ట్రేషను ఎందుకు ? ఎడ్మినిస్ట్రేషనులో మార్పు రావాలంటే యీ అంతస్థులు ఎగ్గించాలి ప్రజలకు ఉపయోగకరమైన విధంగా ఉండాలనే విషయాన్ని ఎమర్జన్సీకి తెస్తున్నాను ఈ వేళ అగ్రికిల్చరల్ డెవలప్మెంటు అంటున్నారు ఎగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ పెట్టారు లాభాలమీద నడిపుతామన్నారు ఈ నాడు ప్రతి కార్పొరేషను కూడా నష్టాలతోనే ఉంటున్నాయి ఎగ్రో–ఇండస్ట్రీస్ కార్పొరేషను పెట్టిన ఎర్వాత భూములు చదును చేసుకోడానికి గంటకు 25 రూపాయలుండే దానిని 75 రూపాయలు చేశారు కాంగ్రెసు పెంచీలలో వున్న అయ్యపురెడ్డిగారి పంటివారిని చెప్పమనండి—కె సి కెనాలు క్రింద హై లెవెలు కెనాలు క్రింద రైతులు గంటకు 75 రూపాయలిచ్చి చేసుకోగలరేమో

ఈ నాడు 25వ ఇండిపెండెంట్ యానివర్సరీ జరపబోతున్నాము అనేక పందలమందిని విచారణలేకుండా జైలులో పెట్టి వుంచారు వారి విధానాలలో, ఆశయాలలో భిన్నాభిప్రాయాలు ఉండవచ్చు వారిని నక్సలైట్సని చెప్పి జైల్సులో పెట్టి సంవత్సరాల తరబడి కేసులు విచారణ లేకుండా పెట్టారు శిక్షల మాట అటుంచి కేసు విచారణ చేయడంలేదు సిల్వర్ జూబిలీ సంవత్సరంలో అయినా ఆలోచించి అటువంటి వారిని విడుదల చేయడానికి ప్రభుత్వం పూనుకొంటుందా అని నేను గట్టిగా మనవిచేస్తున్నాను ఆ రకమైన నిర్ణయం చేయాలని చెబుతూ నేను యింతటితో సెలవు తీసుకొంటున్నాను

ఆర్థిక మంత్రి (శ్రీ ఎ భగవంతరావు)—అధ్యక్ష, మన మాజీ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారి అధ్యక్షతన ఆరవ ఫినాన్సు కమిషను ఏర్పాటు చేయబడినందుకు నేను కేంద్ర ప్రభుత్వం వారిని అభినందిస్తున్నాను ఆ కమిషను టరమ్సు ఆఫ్ రిఫరెన్సు కూడా యింకా వైడర్‌గా పెట్టి అందులో మనకు కావలసిన విషయాలు చర్చించడానికి అవకాశం కలిగించినందుకు కూడా నేను సంతోషిస్తున్నాను

ఈ సందర్భంలో ఆంధ్ర రాష్ట్రంలో జరిగిన విషాద పూరితమైన ఫైర్ యాక్సిడెంట్సువల్ల నష్టపడినవారికి నేను నా తరపున, అసెంబ్లీ తరపున కూడా సానుభూతి అందచేస్తున్నాను నేనిప్పుడు ప్రత్యేకంగా ఫైర్ యాక్సిడెంట్సు గురించి చెప్పవలసిన పని లేదు సభ్యులందరికీ తెలుసు దానిని గురించి చర్చ జరిగింది కావలసిన సమాచారమంతా వారికి అందచేయబడింది ఐనప్పటికీ ఒక పెర్టినెంటు పాయింటు చర్చలలో వెలువడినందుకు నేను సంతోషిస్తున్నాను నారాయణరెడ్డిగారు వగైరాలు ఫైర్, డ్రౌటు, ఫామిన్, ఫ్లడ్స్ వగైరా నాచురల్ కెలామిటీస్ గురించి—ఎవరికీ సంబంధం లేకుండా, ఏ ప్లాను పర్యావ్యలోనూ లేకుండా వచ్చే సంఘటనలకు ఒక నేషనల్ ఫండ్ అనేది కావాలనే ఒక ప్రతిపాదన చేయడం జరిగింది నిజంగా యిది బాగా ఆలోచించవలసిన అవసరం ఉన్నది దానికి సంబంధించిన కార్యకలాపాలు

అన్నివచ్చే 6 వ ఫినాన్స్ కమిషను పరీక్ష చేసి దానికి సంబంధించిన సూచనలు చేస్తుందని నేను ఆశిస్తున్నాను తరువాత, బడ్జట్ పై జనరల్ డిస్కషను చాలా హుందాతనంగా, చక్కగా మంచిమంచి సలహాలతో జరిగినందుకు సభ్యులందరినీ నేను అభినందిస్తున్నాను అందులో ప్రత్యేకంగా క్రొత్తగా వచ్చిన స్త్రీ సభ్యులు కూడా చాలా బాగా మాట్లాడినందుకు నేను వారిని కూడా అభినందిస్తున్నాను మొత్తం చర్చలో రెండు డిస్కార్డెంట్ వాయిసెస్ వచ్చాయి మంచి సాంప్రదాయం ఆనడానికి వీలులేని విధంగా కొంతమంది సభ్యులు మంత్రులయొక్క ప్రయివేటు లైఫ్ గురించి మాట్లాడడం జరిగింది అది గర్వించ దగిన విషయం కాదు వ్యక్తిగతమైన సాంప్రదాయాలనుబట్టిగానీ, సభా సాంప్రదాయాలనుబట్టిగానీ, పార్లమెంటరీ సాంప్రదాయాలనుబట్టిగానీ, డెమొక్రటిక్ వాల్యూస్‌ను బట్టిగానీ ఏ విధంగా చూచినా మినిస్టరుయొక్క ప్రయివేటు జీవితంతో ఇండల్‌జన్స్ మంచిది కాదు

Sri Syed Hasan (Charminar) — Can he tell in English, because it is pertinent to me?

Sri A Bhagavantha Rao —Indulgence in the private life of a minister, I don't think it is fair మనం సత్సాంప్రదాయాలను యింకా పెంచుకోవాలనుకున్నప్పుడు సరైన సాంప్రదాయాలనూ, విలువలనూ నిలబెట్టడానికి గౌరవసభ్యులు పర్సనల్ విషయాలకు ఎంత దూరంగా వుండి చర్చలు సాగిస్తే అంత మంచిదని నేను వినయపూర్వకంగా హెచ్చరిక చేస్తున్నాను

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి — ఆన్ ఎ పాయింటాఫ్ ఆర్డర్, సర్ ముఖ్యమంత్రిగారు, ఆర్థిక మంత్రిగారు యీ యిన్సిడెంటుకు సమాధానం చెబుతామని చెప్పారు నిన్న, మొన్న కూడా కమిట్ అయినారు నిన్న ఉదయం కూడా కమిట్ అయినారు ఇప్పుడు వారు సమాధానం చెప్పకుండా ప్రతిపక్షం మీద ఆరోపణ చేస్తున్నారు మాకు సమాధానం కావాలి కానీ ఆరోపణ కాదు. మేము మంత్రిగారు చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరించారు అన్నాము కానీ ఆయన ప్రయివేటు లైఫ్‌తో మేము ఎవరమూ ఎక్కడా జోక్యం కలిగించుకోవడం లేదని మనవి చేస్తున్నాను

Sri Syed Hasan (Rose to speak)

Sri A Bhagavantha Rao —I have said it is always good to keep good traditions of the House, for the personal dignity of the member, that we should not make any reference to the personal life of a Minister That we should not do

Sri Syed Hasan —Do you admit?

Sri A Bhagavantha Rao —I deny it

Sri Syed Hasan —Are you prepared to hold any enquiry?

Sri A Bhagavantha Rao —I don't think it is a matter for enquiry at all

Sri Syed Hasan --He is showing escaping tendency

శ్రీ ఎ భగవంతరావు --నేను మొదటనే డిసై చేశాను ఇది మంచి సాంప్రదాయం కాదనిచెప్పాను రెండవది అక్కడ ఒకరొకరుకొంతమందిసభ్యులు, పురుషోత్తమరావుగారు, శ్రీనివాసుల్‌రెడ్డిగారు, వీరప్పగారు వగైరాయిలు మరొకరోజు చెబుతూ, చెప్పే ధోరణిలో సరైన విధంగా అంశాల గురించి చెప్పడంకంటె వేరే విషయాల ధోరణిలో రీజినల్ ఫీలింగ్స్ రైజ్ అయేట్లు ఉందనే ఎప్రెహెన్షన్, దాని నాకు లేదనిచెప్పడానికి సంకోచించడంలేదు

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి --మాకు సమాధానం చెప్పడంకంటే మా పై ఆరోపణతో ఎక్కువ సాగుతోంది మంత్రిగారి ఉన్యాసం రీజినల్ ఫీలింగ్స్ మీరు రెచ్చకొడుతున్నారని మేము అంటున్నాము దానిపై సమాధానం చెప్పకుండా—

మిస్టర్ స్పీకర్ --మీరు రెచ్చకొడుతున్నారని ఆయన చెబుతున్నారు

శ్రీ ఎ భగవంతరావు --మనకున్న సమయంను అర్థం చేసుకునేట్లు చెప్పడం మంచిది కాని వీరప్పగారు మాట్లాడుతూ రాయలసీమ ప్రజలు ఇలా ఉన్నారు అవుతుందని హెచ్చరిక చేస్తున్నాను అంటూ చెప్పడం మంచికాదు మంచిదని శ్రీనివాసుల్‌రెడ్డిగారు అంటారేమో నాకు తెలియదు ఇంటెగ్రేటెడ్ రాష్ట్రాన్ని బలపరుస్తూ అందరూ ఆలోచించే సమయంలో ఒక రకమైన రెసిడెన్సీస్ ఫీలింగ్స్ అబ్జర్వేషన్ దేనికి దోహదం చెస్తాయనేది పరిశీలించి సభ్యులను సభ ముందు పెట్టడం మంచిదని సభ్యులకు వినయపూర్వకంగా చెబుతున్నాను అందరూ చెప్పింది జాగ్రత్తగా విన్నాను దాదాపు 30 మందివరకు గౌరవసభ్యులు మాట్లాడారు కొన్ని థాట్ ప్రవోకింగ్ అబ్జర్వేషన్స్ చర్చలో కొంతమంది గౌరవసభ్యులు చేసినమాట నిజం

(1) The Contract system should be dispensed with

(2) Watandari system should go

(3) Nationalisation of the Rice Mills

(4) Nationalisation of Sugar Mills and Cement Factories

(5) Corruption among the officials of Anti Corruption Bureau

(6) కౌన్సిల్ కాని రాజ్యసభ కాని గవర్నరు కాని రెవెన్యూ బోర్డు కాని ఎబాలిష్ చేయాలని చెప్పడం ఒంటి ఏ యాంగిల్‌లో ఏ కాన్‌టెక్ట్సులో చెప్పినప్పటికి ఒక సమగ్రమైన ఆర్థిక విధానాన్ని సాంఘిక విలువను మనం తీసుకువచ్చే సమయంలో సమాజాన్ని పునర్నించాలని అనుకునే సమయంలో ఈ అబ్జర్వేషన్స్ ఉపయోగపడగలవని నేను భావిస్తున్నాను అంతవరకుసభ్యులందరిని అభినందించక తప్పదు అందులో ఏవి మంచివి ఏవి కావనే విషయంలో నేను ప్రత్యేకం చెప్పవలసిన పని లేదు.

Sri Syed Hasan —Could you please tell me this The Chief Minister had issued orders that Watandari system on hereditary basis should prevail

Sri A Bhagawantha Rao —So far as Andhra area is concerned there is judgment from the High Court stating that no hereditary system would be there As far as Telangana area is concerned, the same thing holds good, but there is another judgment of the High Court of Andhra Pradesh on which I think some appeal may be prefered or not

Sri Syed Hasan —Recently the Chief Minister had issued orders that village officers should continue and it is hereditary

Sri A Bhagawantha Rao —That has nothing to do with this principle The principle is whether Watandari system should go or not

సభ్యులు చెప్పిన విషయాల గురించి నేను ఇంకా వివరించి చెప్తాను ముఖ్యమైన యాస్పెక్ట్స్ ఆఫ్ ఎకానమీ గురించి వారు రిఫర్ చేసినందుకు సంతోషిస్తున్నాను

(1) Rise in prices of essential commodities

(2) Land reforms policy and its effect on credit

(3) Land assignment policy and Land Development, Irrigation etc

(4) Comprehensive Education Bill

ఈ నాలుగు ముఖ్యమైన విషయాలు గురించి సభ్యులు ప్రస్తావించడం జరిగింది, అలాంటి ముఖ్యమైన విషయాలు గురించి ఒక ప్రత్యేకమైన ధోరణిలో మనంఆలో చించుకోవాలి కొన్ని సెంటిమెంట్స్ So far as rise of essential commodities are concerned we are in full agreement ఐ తే దానికి తగిన పరిష్కార మార్గం ఏమిటనే విషయమై సభ్యులు మరొక రకంగా సూచించ వచ్చును ప్రభుత్వం మరొక రకంగా సూచించవచ్చును భూసంస్కరణల గురించి వాటి ప్రభావం గురించి మొన్ననే ముఖ్యమంత్రి గారు వివరంగా స్టేటుమెంటు ఇచ్చిన సంగతి సభ్యులకు తెలుసు లాండ్ ఎసై న్మెంట్ పాలసీ గురించి లోగడ శాసన సభలో చర్చ జరిగినప్పుడు దీనిపై రివ్యూ చేస్తామని చెప్పడం జరిగింది ముఖ్యమంత్రి గారు మొన్ననే మాట్లాడుతూ దీనిపై ఒక కమిటీని వేయబోతున్నామని ఎసై న్మెంట్ చేసిన భూమి వారికి దొరికిందా లేదా, వారు సక్రమంగా వ్యవసాయం చేసుకునే స్థితిలో ఉన్నారా లేదా, ఆ భూమిని డెవలప్ చేయడానికి ఇరిగేషన్ ఫెసిలిటీస్ కలిగించడానికి ఫర్టిలై జర్సు అందించడానికి సంబంధించి రివ్యూ కమిటీ పరిశీలించిన తరువాత తగు చర్య తీసుకోడానికి అవకాశం ఉంటుందని చెప్పారు నేను వేరుగా చెప్పవలసింది లేదు కాంప్రెహెన్సీవ్ ఎడ్యుకేషన్ బిల్లు విషయమై కూడా ముఖ్య మంత్రిగారు స్టేటుమెంటు ఇచ్చి ఉన్నారు దానిని గురించి కూడా ప్రత్యేకంగా నేను చెప్పవలసిన పని లేదు ఇక చర్చా విధానంలోనికి పోయినప్పుడు ఒక అంశం

గురించి మన అందరికి ఎగ్రిమెంట్ కుదిరిందని నేను అనుకుంటున్నాను We must go to the Centre and get more funds

శ్రీ సి వి కె రావు —రోజూ వెడుతున్నారు కదా ఫండ్స్ లేకుండా వస్తున్నారేమిఁ

శ్రీ ఎ భగవంతరావు —ఇంటర్నల్ మొబిలైజేషన్ ఆఫ్ రిసోర్సెస్ అవసరమని శ్రీకృష్ణగారు, నారాయణరెడ్డి గారు చెప్పారు

శ్రీ బి రత్నసభాపతి —ఇంటర్నల్ మొబిలైజేషన్ ఆఫ్ రిసోర్సెస్ అంటే క్రొత్తగా పన్నులు వేయడమా, ఉన్న పన్నులు బాగా వసూలు చేయడమా ?

శ్రీ ఎ భగవంతరావు —చెబుతాను శ్రీకృష్ణగారు కూడా సర్వే చేసి ఇది తప్పదని నిర్ణయానికి వచ్చినందుకు నేను సంతోషిస్తున్నాను శ్రీకృష్ణగారు చెప్పిన విధానం వేరు కావచ్చు పరిశ్రమలు జాతీయం చేయడం కాని పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్‌లో ఎక్కువ ఆదాయం వచ్చే విధానం కాని వారు చెప్పవచ్చును లేదా మరొకరకంగా ఎక్స్‌పెండిచర్ కర్టెయిల్ చేయడంవల్ల కూడా కావచ్చును ఏ పద్ధతి ఐనప్పటికి ఇంటర్నల్ మొబిలైజేషన్ ఆఫ్ రిసోర్సెస్ అన్నందుకు సంతోషిస్తున్నాను ఎక్సైజ్, కమర్షియల్ టాక్స్ ఎరియర్స్ విషయమై కేబినెట్ సబ్ కమిటీ ఇప్పటికే వేయడం జరిగింది వారు ఆ విషయం పరిశీలిస్తున్నారు

శ్రీమతి జె ఈశ్వరీబాయి,—40 కోట్ల డిఫిసిట్ ఉంది కదా బడ్జెటులో దానిని ఏ విధంగా కవర్ చేయబోతున్నారుఁ

శ్రీ ఎ భగవంతరావు —ఈ సభ ముందుకు రాకుండా కాకుగా పన్నులు వేస్తున్నారు అనుకోడం పొరపాటు

అది పొరపాటు అది వచ్చే అవకాశం ఉంటే అవసరం అయితే, ఇంటర్నల్ మొబిలైజేషన్ ఆఫ్ రిసోర్సెస్ అవసరం అయితే తప్పనిసరిగ హౌసు ముందుకు వస్తాం అందులో అనుమానం ఏమీ లేదు అధ్యక్షా మొత్తం చర్చలు విన్న తరువాత నేను ఒక ప్రభుత్వ విధానాన్ని దీని మీద చెప్పదలచుకున్నాను ఒకటి ఏమిటంటే

This Government is dedicated to the following

(1) Rural Housing Scheme, (2) Rural Water Supply Scheme,

(3) Rural Roads to villages, (4) Rural Electrification,

(5) Urban Development, (6) Slum Clearance Board,

(7) Minor Irrigation, and (8) Solving the unemploment

Sri B Ratnasabhapathi —To perpetuate unemployment

Sri C V K Rao — This Government is dedicated to platitudes

శ్రీ ఎ భగవంతరావు –ఉండండి పీటికి 3 సంవత్సరాలు, 4 సంవత్సరాలు అని టార్గెటుపెట్టుకుని ఈ స్కీమ్ను రాష్ట్రంమొత్తానికి అమలుచేయాలనే విషయాన్ని వివరంగా ప్రభుత్వం ఆలోచిస్తూ దానిగురించి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటున్నామని ఈ సభలో విన్నవించుకుంటున్నాను అనెంప్లాయిమెంటు ఉంది అండర్ ఎంప్లాయిమెంటు క్వశ్చన్ కూడా అర్థం చేసుకోవాలి According to 1971 Census the total population of Andhra Pradesh is 4 53 crores అందులో 87 69 పర్సంట్ రూరల్ పాపులేషన్ ఉంటుందని 71 సెన్సస్ లెక్కల ప్రకారం తెలుస్తున్నది దీనిలో 57 74 లక్షలు షెడ్యూల్డు క్యాస్టు ఉన్నారు 16 67 లక్షలు షెడ్యూల్డు ట్రయిబ్సు ఉన్నారు 35 లక్షలు మస్లిమ్సు ఆఫ్ఫుచ్ బహుశా 70-80 పర్ సెంట్ ఆఫ్ దెమ్ మస్టు బి పూర్, సబ్ జెక్టు టు కరక్షన్ 18 లక్షల మంది క్రిస్టియన్సు ఉన్నారు వారిలో చాల మంది బీదవారు Out of 4 34 crores, there may be round about 2 crores 32 lakhs Listed communities, other than backward classes, they may come to about 2 crores అందుచేత మన అండరి ఎంప్లాయిమెంట్ ప్రాబ్లెం, ఎంప్లాయిమెంటు క్రియేటు చేయవలసిన సమస్య మాసివ్ స్కేలుమీద ఉంది అంటే దగ్గర దగ్గర 3 కోట్ల మంది జనానికి స్టెబిలైజ్డు మీన్స్ ఆఫ్ లివింగ్ అంద చేయవలసిన అవసరం ఉంది ఇంకా పైస అని చెప్పడానికి సందేహం లేదు అందుచేత ఎంప్లాయిమెంటు స్కీమ్ను అన్నీ ఒక ప్రక్కన రెవ్యూ చేసుకుంటూ ఒక ప్రత్యేకమైన పథకాన్ని అందచేయడానికి ప్రయత్నం చేస్తున్నాం అనేదానికి నిదర్శనంగా బడ్జెటు స్పీచ్‌లో 'Leather Corporation for the development of Leather Industry The Financial corporation for Harijans, and a financial corporation for the other backward classes' అన్నారు ఈ మూడు పెట్టి వారికితగిన విధముగాయిన్‌స్టిట్యూషనల్ ఫైనాన్స్ సంపాదించుకునివారికి తగినవిధముగా ప్రోత్సాహం చేసి ఎంప్లాయిమెంటు పొటెన్షియల్ క్రియేటు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారనే విషయం తమ దృష్టికి తెస్తున్నాను ఈ రకమైన పెద్ద ప్రాబ్లెంను టాకిల్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని మా సమాధానం అది అందరికీ తెలుసును Slum Clearance Board in the St te has been established, and a Bill has been introduced దానినిగురించి ఒక నిర్ణయం తీసుకున్నాం వచ్చే కొద్ది మాసాలలోనే బిల్లు యింట్రాడ్యూస్ చేయడానికి సిద్ధం చేసినామని మీ అందరికీ తెలిసే ఉంటుంది అందుచేత ఈ పద్ధతి చూస్తే ప్రభుత్వం వీ రకంగా డెడికేటెడ్ టు వార్డ్స్ ది ఎలెవియేషన్ ఆఫ్ సోషల్ జస్టిస్ చేస్తున్నామనేది ముఖ్యంగా కనిపిస్తున్నదని చెప్పదలచుకున్నాను ఇంకొక మంచి సలహా మాత్రం సభ్యులందరూ అందచేసినందుకు నా ధన్యవాదాలు అర్పించుకుంటున్నాను పెద్ద పెద్ద ప్రాజెక్టులు పోలవరం ప్రాజెక్టు శ్రీశైలం ప్రాజెక్టు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు, వంశధార ప్రాజెక్టు కృష్ణా బరాజి లోయరు సీలేరు వగైరా యివన్నీ కూడా రాష్ట్రం యొక్క ఆర్థిక విధానాన్ని బట్టి మాసినా రిసోర్సెస్‌ను బట్టి చూసినపుడు మనం తగినంతగా మనీ ప్రొవైడ్ చేయలేకపోయినామని విమర్శ చేసినప్పటికీ కూడా మొత్తం ప్రాజెక్టులను చాలావరకు సెంట్రల్ అసిస్టెన్సుతో చేయాలి లేకపోతే వీటిని నిర్వహించే బాధ్యత సెంటరే వహించాలనే సలహా వచ్చింది అది సంతోషకరమైన విషయం. మీ

అందరి సహకారంతో సెంట్రల్ గవర్నమెంటు మీద ఒత్తిడి చేసి ఈ కార్యక్రమం సాధించడానికి అవకాశం ఎంతవరకు ఉందో అంతా చేయడానికి, ప్రయత్నం చేయడానికి ఈ ప్రభుత్వం పూనుకుంటుందని మాత్రం సభ్యులందరికి చెప్పదలచుకున్నాను ఇవి కాకి ప్రత్యేకంగా కొన్ని సర్వీసెస్ విషయంలో కూడా శ్రీరాముడుగారు యితర సభ్యులు చెప్పినప్పుడు హెచ్ ఆర్ ఏ సంగతి, సి ఏ సంగతి సెలెక్షను గ్రేడ్స్ సంగతి అడ్మినిస్ట్రేషను హెచ్చయినదని ప్రొసీజరు సింప్లిఫై చేయాలని, డైరక్టొరేటు శక్రటరియటు మెర్జ్ చేయాలని ఈ రకంగా కమిటెడ్ సివిల్ సర్వీసెస్ కావాలని, పెంపారరీ ఎంప్లాయీస్ సంగతి కూడా ఈ విషయాలు సర్వీసెస్‌కు సంబంధించినివి చర్చలలో వచ్చినవి వాటిలో ఏవి మంచివో ఎంతవరకు చేయగలమో ఎట్లా చేయడానికి అవకాశం ఉందో రిసోర్సెస్ పొజిషన్ చూసి దానినిబట్టి చేసుకోడానికి ఎంత అవకాశం ఉంటుందనే మాట ప్రభుత్వం పరిశీలించగలదని సభ్యులకు మనవిచేయదలచుకున్నాను ఇవికాకి చాలా జనరల్ అబ్‌జర్వేషన్సు చాలమంది చాలా చెప్పినారు ఒక లిస్టు ఆఫ్ 28 సజెషన్స్ వచ్చినవి మంచి సజెషన్సు అవన్నీ జనరల్‌గా యిప్పుడే కాదు ఎప్పుడు బడ్జెటు సమావేశాల జరిగినప్పటికీ వస్తున్నటువంటి మాటలేగాని క్రొత్తవని చెప్పడం లేదు మంచి మాటలు ఉన్నాయి ఎలక్ట్రిసిటీ సప్లయి యిన్ ది సర్కార్స్ డిస్ట్రిక్ట్సు రక్కువగా ఉందని, రాయలసీమలో రెమ్యూనరేటివ్ గ్రాంట్స్ తీసుకోకూడదని, యూత్ కోర్, లిస్టు యిరిగేషన్ యిన్ తుంగభద్రా హైలెవెల్ చానల్ తరువాత నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్, అలాగే స్టేటు ప్లానింగ్ కమిషన్ ఉండాలి, మాస్టర్ ప్లాన్ ఫర్ ది కోస్టల్ ఏరియా, అదే రకంగా సెపరేట్ మినిస్ట్రీ ఫర్ లాండ్ రిఫారమ్సు ఇట్లాంటి జనరల్ అబ్‌జర్వేషన్సు 28 అబ్‌జర్వేషన్సు చెప్పినందుకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను అధ్యక్ష, నేను ప్రత్యేకంగా మిగతా విషయాలు అన్నీ చెప్పవలసిన పని లేదు కాని ఒక విషయం మాత్రం జనరల్‌గా చెప్పవలసిన అవసరం ఉంది వివరాలలోకి పోకపోయినా చెప్పాల్సిన అవసరం ఉంది అది తెలంగాణా అఫెయిర్స్. దాని గురించి పురుషోత్తమరావుగారు అనవసరంగా బాగా రెచ్చగొట్టడానికి ప్రయత్నం చేసినటువంటి ధోరణిలో ఉపన్యాసం చేయడం కాని

(శ్రీ పి జనార్దనరెడ్డి —వారు అనవసరంగా ఒక శబ్దం కూడా మాట్లాడ లేదు అడ్మినిస్ట్రేషన్‌లో యిబ్బందులు కలిగి మీరు చేసిన ప్రామిస్ పుల్‌ఫిల్ చేయకుండా యిబ్బందులు కలిగిస్తున్నారు

(శ్రీ సి వి కె రావు —ఇంతకుముందు రెచ్చగొట్టినవారికి మంత్రి పదవులు యిచ్చినారు ఒక మంత్రి పదవి పురుషోత్తమగారికి యివ్వకూడదా ?

(నవ్వులు)

(శ్రీ ఎ భగవంతరావు —ఇప్పుడు నేను మనవిచేసేది ఏమిటంటే తెలంగాణా మేటర్సు మొదటినుంచీ కూడా the following may be noted

(1) A Gentlemens Agreement of 1956.

(2) Prime Minist ers 'Eight Point Programme'

(3) Bhargava Committee Report

(4) Ministry of Home Affairs communique D/ 18-2-70

(5) Presidential Order of 7th March, 1971

వాటివల్ల ఈ మొత్తం జరిగినటువంటి కార్యకలాపములు మైల్‌స్టోన్స్ ఈ వ్యవహారాలలో వీటిమధ్య వచ్చిన సందర్భాలలో ఉన్న మాటలు ఆర్థం చేసుకొనడానికి గాని దానికి సంబంధించిన విషయాలలో భేదాభిప్రాయాలల చర్చించుకొనడానికి వచ్చిన తమాషా అంతా ఈ చర్చలలో ఒక విధముగా పరిణమిస్తున్నదని చెప్పడంలో సందేహం లేదు దానిని పెద్ద చేసుకొనవద్దని మనవిచేస్తున్నాను

శ్రీమతి జె. ఈశ్వరీబాయి .—ప్రధాన మంత్రి 8 పాయింట్ల ప్రోగ్రామ్‌లో ఎన్ని పాయింట్లలో సక్సీడ్ అయినారు? భార్గవా కమిటీని ఎవరిని అడిగి వేశారు?

శ్రీ ఎ భగవంతరావు —పైగ్రిమ్ మినిస్టరు వేశారు

శ్రీమతి జె ఈశ్వరీబాయి —సంవత్సరము యాజిటేషను అయిన తరువాత ఇక్కడ ఎవరిని అడగకుండా భార్గవా కమిటీని వేశారు లలిత్ కమిటీ 45 కోట్లు అన్నారు వీరు 29 కోట్లు అన్నారు ఎవరిని నమ్మాలి?

శ్రీ ఎ భగవంతరావు —పీటి పొజిషన్ చాల జాగ్రత్తగా అర్థము చేసుకొని, దానిలో వచ్చేభేదాభిప్రాయాలు, మంచి పెద్దలు అర్థముచేసుకొని సమస్యా పరిష్కారానికి ఆలోచించడం మంచిది కాని మధ్యలో ఎవరి యిష్టము వచ్చినట్లు వారు మాట్లాడడము మంచిది కాదు 7 మార్చి 1970 న వచ్చిన ప్రెసిడెన్షియల్ ఆర్డరు ప్రకారము యాన్యుయల్ ఫైనాన్షియల్ స్టేటుమెంటు డివైడ్‌చేసి చూపించాలని వుంది యాన్యువల్ ఫైనాన్షియల్ స్టేటుమెంటు 3 భాగాలను కలిగివుంది కన్సాలిడేటెడ్ ఫండ్, కంటిన్‌జెన్సీ ఫండ్, పబ్లిక్ అక్కౌంట్, దీనిలో కంటిన్‌జెన్సీఫండ్, పబ్లిక్ అక్కౌంట్ డివైడ్ చేయడానికి లేదని ఆడిటర్ జనరల్ చెప్పినప్పటికి రీజినల్ కమిటీ రిపోర్టును ఆధారముగా చేసుకొని ఫయినల్‌గా తీర్మానాలు చేసేవరకు 2 1 ఎదైతే వుందో దాని ప్రకారము అంకెలు చూపించడము మాత్రమే జరుగుతోంది దానిమీద ఇస్యూలు చర్చించుకొనేటపుడు ఏమి నిర్ణయము చేసుకోవాలనేది తెలుసు ఈ సందర్భముగా రీజినల్ కమిటీవారు 4 రిపోర్టులు మాకు పంపించారు మొదటి ఇంటెరిమ్ రిపోర్టు 16-7-71 రెండవ ఇంటెరిమ్ రిపోర్టు 16-7-71, 3, వ రిపోర్టు 25-7-71 ఫయినల్ రిపోర్టు 24-11-71 ఇప్పుడు మనము 1 జులై 1972 లో వున్నాము ఎన్నో నెలలుకాలేదు ఈ కాలములో పరిష్కారము కాలేదనే మాట చెప్పడము కాని, వత్తిడి తీసుకురావడము కాని, ఏదో మరుగున వుందని భావించడము కాని, ఆలోచించడం కాని అంత మంచిది కాదని మనవిచేస్తున్నాను ఈ విషయాలన్నీ కాబినేట్ చర్చించడం జరిగింది తిరిగి రేపు 2 జులైన ముఖ్యమంత్రిగారి దగ్గర ఒక మీటింగ్ జరగబోతోంది ముఖ్యమంత్రిగారి దగ్గర చర్చించే లోపల ఏ మెంబరు కూడ దీన్నిగురించి ప్రెస్ చేయడం గాని అనేక రకాలైన అభిప్రాయాలను వెలిబుచ్చడం కాని, అటు ఇటు వుందని అపోహలు చిత్రించడము కాని మంచిది కాదని అప్పీల్ చేస్తున్నాను పురుషోత్తమరావుగారు

రెండు పాయింట్లు లేవదీసినట్లుగా—నేను యిక్కడ లేను చూశాను దానికి కోస ప్రభాకరరావుగారు సమాధానము చెప్పినందుకు వారికి నా ధన్యవాదాలు చెబుతున్నాను ఓవర్ డ్రాఫ్ట్ ఎందుకు స్లిప్ట్ చేయాలనే అంశము వచ్చినట్లుగా రెలుస్తున్నది ఆంధ్ర తెలంగాణా వ్యవహారాలు అన్నింటిని ఇట్లాగే అధ్వాన్నముగా చేయడానికి ప్రయత్నము చేస్తున్నారని చిత్రించడము కాని, వికృత స్వరూపాన్ని సృష్టించడం కాని చాల దురదృష్టకరమైన విషయమని మనవిచేస్తున్నాను అవి ఎస్టిమేట్సుగా వున్నవి రీజినల్ కమిటీ రిపోర్టులకు బైండ్ అయి వున్నామని చెబుతున్నాము కాబట్టి ఉన్న అంకెలను విభాగము చేసి 2 1 అని పెంచేటివ్‌గా చూపించాము కాని అది ఫయినల్ కాదు సబ్జెక్టు టు ది డెసిషన్స్ ఆఫ్ ది రీజినల్ కమిటీ రిపోర్ట్స్ తెలంగాణాకు వేరే విధంగా చూపించడానికి ప్రయత్నము చేస్తున్నారనే ఇంప్రెషన్ చిత్రించడము మంచిది కాదని మనవిచేస్తున్నాను షోయింగ్ ఆఫ్ 2 కోట్లు ఇన్ బాలెన్సెస్ ఇది విచిత్రమైన విధానమట బడ్జెటు టెక్నిక్ లోకి పోలేదనేదానికి సంబంధించిన వివరాలన్నీ ప్రభాకరరావుగారు అందించారు కేరళలో గాని, మైసూరు బడ్జెటులో గాని 2 కోట్లు ఇన్ బాలెన్స్ చూపించడమనేది సంప్రదాయముగా జరుగుతోంది ఇది ఏదో తెలంగాణాను మభ్యపెట్టడానికి చేసినది కాదని మనవిచేస్తున్నాను. ఆలాంటి ఆలోచనలు రేకెత్తించినా దాని మీద వాదోపవాదాలకు దిగడము మంచిది కాదు

శ్రీ పి జనార్దనరెడ్డి —అధ్యక్ష, ఓవర్ డ్రాఫ్ట్ విషయములో తెలంగాణా బాధ్యత ఎంత వుంటుందనేది మంత్రిగారు చెప్పాలి

శ్రీ ఎ భగవంతరావు —ఎస్టిమేట్సుగా ఈ భాగము చూపించడం జరిగింది అది సెటిల్ చేసేటపుడు—It has no bearing on the surpluses of Telangana తెలంగాణాలో డెవలప్‌మెంటల్ ఎక్స్‌పెండిచర్ ఎక్కువగా వున్నపుడు ఓవర్ డ్రాఫ్టులో భాగము తెలంగాణాకు వస్తుంది లేకపోతే రాదు రత్నసభాపతి గారు సోషల్ జస్టిస్ అంటే ఏమిటి అని అడిగారు డెఫినిషన్‌లోకి పోవడము కాదు కాని గ్రోత్ విత్ సోషల్ జస్టిస్ అనేది ధ్యేయముగా పెట్టుకొన్నాము అనే దానిలో సందేహము లేదు కొలది కాలము వరకు స్టెబిలిటీ విత్ గ్రోత్ అనే విధానముగా ఇండియన్ ఎకానమీ నడిచినది ఇప్పుడు స్టెబిలిటీ విత్ గ్రోత్ కాదు జరుగుతున్న అన్ని కార్య క్రమాలయొక్క ఫలితాలు లోయర్ స్ట్రేటా కి పోవడము లేదని మనకు తెలిసినపుడు వాటి ఫలితాలు వారికి పోవాలి అంటే మన మొత్తము డెవలప్‌మెంటల్ ఎక్స్‌పెండిచర్ గ్రోత్ విత్ సోషల్ జస్టిస్‌కి డైరెక్టు అయి వుండాలనుకున్నాము మనము ఈ మాట చెప్పుకొనేటపుడు ప్రతి పార్టీ వారియొక్క సోషియో ఎకనామిక్ పాలసీలను కలిగివుంటుందనేది ఎవరూ మరచిపోకూడదు నేను చెప్పిన విధానము మా పార్టీయొక్క సోషియో ఎకనామిక్ పాలసీకి అనుగుణ్యముగా వుంటుందనే దానిలో సందేహము లేదు దీనికి భిన్నమైన సభ్యులు ఇది సోషలిజమ్, అది సోషలిజమ్ అని, దానికి అనుగుణ్యముగా మాట్లాడాలని ఉద్దేశించడము కాని, మాట్లాడడము కాని వారికి సమంజసము కాదు మా పార్టీకి సంబంధించిన ఆలోచనలు, విధానాలు ఎట్లా వున్నవో దానికి అనుగుణ్యముగా మేము చేస్తున్న విధానాన్ని చెప్పడము జరుగుతుందనే దానిలో సందేహము లేదు

శ్రీ సి వి కె రావు — వారి పార్టీ సోషలిజమ్ ఏమిటో చెప్పమనండి

శ్రీ ఎ భగవంతరావు — వారి సోషలిజమ్ చెబితే

శ్రీ బి రత్నసభాపతి — థియరీస్ మాట్లాడలేదు. వారు చెప్పిన పదాలను తీసుకొని రియాలిటీస్ ఆఫ్ ది కండిషన్స్ (realities of the present conditions) చెప్పాను 1800 Crores is our G N P The percentage of people who are living below the poverty line is 52% according to the statistics of Government of India మన ప్రొఎరీలైను ఎంతవరకు వుంది? 61-62 నుంచి 67-68 వరకు 52 శాతము నుంచి 72 శాతానికి పెరిగింది Does it mean anything about the objectives which you have propagated సోషల్ జస్టీస్ ఎక్కడ వుందని అడిగాను

శ్రీ ఎ భగవంతరావు — 61 నుంచి 68 వరకు వారు చెప్పారు ఆ కార్యక్రమాలను రెవ్యూ చేసుకొన్నపుడు ఇది జరగలేదనే అభిప్రాయము కలిగిన తరువాత మన ఎగ్జిస్టింగ్ ఎకనామిక్ పాలసీలనుగురించి ఆలోచన కలిగినది కాని అంతకంటె ముందే ఆలోచన కలిగినట్లు అనడము లేదు A twist is given to our economic policies

శ్రీ బి రత్నసభాపతి — గోల్డ్ విత్ సోషల్ జస్టీస్ అన్నారు I have posed another problem It is a very small fundmental problem What is your view on that? మన ఆంధ్రదేశములో బెగ్గరీ ప్రోబ్లమ్ ఇట్లాగే వుండాలా? దానికి లెజిస్లేషను తీసుక వస్తారా అని అడుగుచున్నాను Please tell the House about the Governments thinking on this problem

శ్రీ వి శ్రీకృష్ణ — 68 వరకు వారు చెప్పారు అన్నారు 68 నుంచి 72 వరకు చూస్తే ఈ ఇన్‌కమ్ డిస్‌పారిటీ తగ్గినదని మంత్రిగారివద్ద డేటా వున్నదా? తగ్గలేదని నేను డేటా చెబుతున్నాను

శ్రీ ఎ భగవంతరావు — నేను చెప్పేది ఒకటి, రెండు, మూడు పంచవర్ష ప్రణాళికలు అయ్యాయి కార్యక్రమం జరుగుతున్నది మన పాలసి ఏ వైపున పోతున్నదనేది చూస్తున్నాము బ్యాలెన్స్ చేశాము మన విధానాలు మనం అనుకొన్న విధంగా పూర్‌మ్యాన్‌కు అందడం లేదనేది తేలింది అందువల్ల మన ఆర్థిక విధానానికి ఒక ట్విస్ట్ ఇచ్చి ముందుకు పోవాలని నిర్ణయించుకొన్నాము దానికి అనుగుణంగా మన విధానం మార్చుకొంటున్నామా లేదా అనేది చూడాలి

శ్రీ బి రత్నసభాపతి — లాస్టు ఇయర్ బడ్జెటు కంటె ఈ సంవత్సరం బడ్జెటులో తమ ఆబ్జెక్టును ఎచీవ్ చేయటానికి ప్రభుత్వం చేసిన ట్విస్ట్ ఏమిటి?

శ్రీ ఎ భగవంతరావు — నేను ఇందాకనే చెప్పాను

శ్రీ సి వి కె రావు — ఇప్పటివరకు ఫెయిల్ అయ్యామని చెబుతున్నారు ఇకముందు ఏమి చేయబోతున్నారు?

శ్రీ ఎ భగవంతరావు —ఫెయిల్ అయ్యామని చెప్పడం లేదు అంతకు ముందువరకు మా ఆలోచన గ్రోత్ విత్ స్టెబిలిటి దానిని మార్చుకొని సోషల్ జస్టిస్ విత్ గ్రోత్ అని చెప్పాము

శ్రీ వి శ్రీకృష్ణ —ప్రధాన మంత్రులు ఎన్నో సంవత్సరాల నుండి మేము ఫెయిల్ అయ్యాము వచ్చిన నేషనల్ ఇన్‌కమ్ కొద్దిమంది చేతుల్లోకి పోయింది కాని మా చేతిలోకి రాలేదు అని అందరూ అంగీకరించారు ఇప్పటి ప్రధాన మంత్రిగారు కూడా అంగీకరించారు మీరు ఎందుకు అంగీకరించకూడదు?

శ్రీ ఎ భగవంతరావు —ప్రధాన మంత్రి అంగీకరిస్తే అది నాకు అనవసరం ఈ సందర్భంలో ఆశోకమెహతాగారు వ్రాసిన ఒక వాక్యం చదువుతాను

శ్రీ వి శ్రీకృష్ణ —అదెందుకండి ఇప్పుడు ప్రధాన మంత్రి ఇచ్చిన స్టేట్‌మెంట్స్ వున్నాయి

శ్రీ ఎ భగవంతరావు —వారు చెప్పిన విధానాలనే మేము ఆచరిస్తున్నాము ఆ రకమైన కాంటెక్స్ట్‌ను అర్థం చేసుకోవాలి " But in the process of development new forces are forging ahead while the masses at the lowest rung of the economic and social ladder are being weighed down for lack of initiative

శ్రీ వి శ్రీకృష్ణ —బ్యాక్ సీటెడ్ డ్రైవింగ్ చేస్తున్నారు భారత దేశం యొక్క గర్భకోశం అంతా విదేశీ పెట్టుబడులతో వుందని మంత్రిగారు ఎందుకు కోట్ చేస్తారు?

శ్రీ ఎ. భగవంతరావు —రత్నసభాపతిగారి గురువుగారు వారు

శ్రీ బి రత్నసభాపతి —పాత బడ్జెటుకు, ఈ బడ్జెటుకు ఏదో లేడా చూపిస్తూ ట్వీస్టు ఇచ్చామన్నారు అదేదో వివరంగా చెప్పండి?

శ్రీ ఎ భగవంతరావు —మై బడ్జెట్ స్పీచ్ ఈజ్ టువర్డ్స్ దట్ ఇప్పుడు మీరు తొందర పడవద్దు 9 కోట్ల ప్రాజెక్టు పోయిందనే బాధ కలగటానికి కారణం అదే ఇప్పుడు విధానం ఈ విధంగా నడపటానికి సిద్ధంగా వున్నామని చెప్పాను దానికి మూడు ఎగ్జామ్‌పుల్స్ చెప్పాను లెదర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, హరిజన బ్యాక్‌వర్డ్ క్లాస్ కార్పొరేషన్ అని చెప్పాము లాండ్ రిఫార్మ్స్ గురించి ఇదివరకే చెప్పాము ఇప్పుడు దాని గురించి ప్రత్యేకంగా చెప్పవలసిన పని లేదు

శ్రీ పి జనార్దన్‌రెడ్డి —ఎసెన్షియల్ గుడ్స్ సప్లయి గురించి ఒక బోర్డు నియమిస్తే బాగుంటుందని సలహా ఇచ్చాము ఇప్పుడు గ్యాస్ మానె దొరకడం లేదు దాని గురించి ఏమి చెబుతారు

శ్రీ ఎ భగవంతరావు —నా నోట్‌లో ఆ విషయం లేదు

శ్రీ బి రత్నసభాపతి —బెగ్గరి గురించి ఏమి చెబుతారు?

శ్రీ ఎ భగవంతరావు —వెంగళరావుగారు హోమ్ మంత్రిగా వున్నప్పటి నుండి ఆ ప్రయత్నం జరుగుతున్నది రీసెంట్‌గా మన సోషల్ వెల్‌ఫేర్ మినిస్టరుగారు సెక్రటేరియట్‌లో ఒక మీటింగ్ పెట్టి దీనికి సంబంధించిన విషయాలు ఆలోచించి ఒక స్టేటుమెంటు ఇచ్చారు బెగ్గరి ఎబాలిష్ చేయడం మంచిదే చాలా మంది ఎకనమిస్టస్ను బెగ్గరి ఎబాలిషన్ ఎకనమిక్ యాపెక్ట్స్‌గా తీసుకోవడంకంటె ఇతర విషయాలపై ఆలోచించడం మంచిదనే ఎకనమిక్ థింకర్స్ వున్నారు

శ్రీ బి రత్నసభాపతి —వారి పేరు చెబుతారా It is not so much an economic prob'ems as a social problem, it is a stigma, it has to go అని మన పెద్దలు పూర్వం నుండి ఇప్పటివరకూ చెబుతుంటే దీనికి ఎకనమిక్ కలర్ ఇస్తే ఎట్లా ?

Sri A Bhagavantha Rao —Government is actively thinking of it

Sri Ratnasabhapathi —Thinking what ?

Sri A Bhagavantha Rao —Abolishing beggary

శ్రీ సి వి కె రావు —మీరు మాట్లాడేది సోషల్ బెగ్గర్ గురించి, వాట్ ఎబౌట్ పొలిటికల్ బెగ్గర్ ?

Sri A Bhagavantha Rao —I will consult Mr Rao and do something so far as political beggary is concerned

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు —హౌస్‌లో ఒక కన్వెన్షన్ వుంది మంత్రిగారు సమాధానం పూర్తిచేసిన తరువాత సభ్యులు అడుగుతారు మధ్యలో ఇలా అడుగుతూ వుంటే వారి ఫ్లో పాడవుతుంది

Mr Speaker —Who is interrupting and who is answering? If both the members and the Minister forget that there is the Speaker in the Chair, wl at can I do The member has asked, the Minister has replied How do I come into the picture ?

శ్రీ ఎ భగవంతరావు —నేను ఒకమాట చెప్పి ముగిస్తాను సభ్యులు అనేక సలహాలు ఇచ్చినందుకు అందరకూ ధన్యవాదాలు అర్పిస్తున్నాను ఈ బడ్జెటులో మా డైరెక్షన్, మా ట్విస్టు సోషియో, ఎకనమిక్ పాలసీస్ ట్రాన్స్‌ఫర్మేషన్ కోసం వున్నదని మరొకసారి చెబుతున్నాను దానిని ఎచీవ్ చేయాలి We are committed to and we will do it అని చెబుతూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీమతి జె ఈశ్వరీబాయి —ముల్కీ రూల్స్ హైకోర్టులో కొట్టేశారు ఈ విషయంలో ఏమి స్టెప్స్ తీసుకొంటున్నారు స్టూడెంట్స్ విషయంలోకూడా హైకోర్టు కొట్టివేసింది ఇక్కడ వుండే పిల్లలగతి ఏమిటి ? 40 కోట్ల డెఫిసిట్ పూడ్చటానికి వీపీ టాక్సులు ప్రజలమీద వేయదలచుకున్నారు ? బంగ్లాదేశ్‌కు 50 టన్నుల రైస్ ఇవ్వాలంటున్నారు ఇక్కడ అవసరాలు పూర్తిఅయినతరువాత ఇస్తారా లేక ఇక్కడి వారు స్టార్వ్ అయినా ప్రధానమంత్రి చెప్పారు కనుక వారికి ఇచ్చితీరాలని అంటారా ?

శ్రీ ఎ భగవంతరావు —ములికిచూల్స్ విషయం సుప్రీంకోర్టులో వుంది

శ్రీమతి జె ఈశ్వరీబాయి —స్టూడెంట్స్ విషయంలో ఫస్ట్ ప్రిఫరెన్స్ ములీ్కలకు ఇవ్వాలని వుంది దానినికూడా హైకోర్టు కొట్టివేసినది దానివిషయంలో ఏమి స్టెప్స్ తీసుకొంటున్నారు

శ్రీ ఎ భగవంతరావు —మొత్తం క్వశ్చన్ సుప్రీంకోర్టులో వుంది

శ్రీ వి కృష్ణ —బడ్జెటుపై డిస్కషన్ అయినతరువాత మంత్రిగారు సమాధానం ఇచ్చేటప్పుడు మేము చెప్పిన పాయింట్స్‌కు స్పెసిఫిక్‌గా సమాధానం చెప్పాలి కాని దాటవేస్తే ఎలా? 25 సంవత్సరాలనుండి ధరలు పెరుగుతున్నా ఆదుపులో పెట్టటానికి ప్రభుత్వంచేత కాలేదు అని చెప్పాము, అందుకు కాంక్రీట్‌గా కొన్ని సలహాలు ఇచ్చాము ప్రభుత్వం ఎట్లా ఎక్కడ ఫెయిల్ అవుతున్నదో చెప్పాము ధాన్యం ప్రభుత్వం సేకరించాలని చెప్పాము క్రెడ్ ఎట్లా జరగాలో, ఎట్లా పంపకం చేయాలో అంతా డిటేల్‌గా చెప్పాము ఆల్టర్‌నేటివ్ మెథడ్స్ ఏమైనావున్నాయా అంటే అవేవి మంత్రిగారు చెప్పలేదు రెండు మూడు బేసిక్ ఇస్స్యూస్ రెయిజ్ చేశాము వాటికి సమాధానంచెబితే తృప్తిగా వుంటుంది మేము చెప్పినవి మంచి సలహా అన్నారు కాని వాటిగురించి ప్రభుత్వం చేయబోతున్నదో లేదో చెప్పకపోతే ఎలా? నేషనలైజేషన్ ఆఫ్ ఇండస్ట్రీస్ గురించి కంట్రాక్టర్స్ లేకుండా డిపార్టుమెంటల్ ఎగిక్యూషన్, దుబారాను తగ్గించడం ఎరియర్స్ కలెక్షన్ చేయాలని వీటి గురించి మేము చెప్పాము. కాని మంత్రిగారు అన్నీ మంచిసలహాలు అన్నారు కాని ఎట్లా ఇంప్లిమెంట్ చేయబోతున్నారో చెప్పలేదు నాగార్జునసాగర్‌కు 3 కోట్లు తగ్గించారు బిర్లా మనకు బాకి 2 కోట్ల 90 లక్షలు బిర్లా ఎక్కువా, రైతులు ఎక్కువా అని అడిగాము మేము చేసినసూచనలు అమలుచేయటానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదోలేదో ప్రభుత్వం తెలియచేయాలి ప్రెయారిటి ఎక్స్‌పెండిచర్ ఇన్ కీ సెక్టార్స్‌లో ఎందుకు కట్ చేశారు? ఏదో ట్విస్ట్ చేశామన్నారు. ఆ ట్విస్టు ఏమిటో చెబితే మాకు అర్థమవుతుంది

శ్రీ ఎ భగవంతరావు —మేజర్ సెక్టార్ ఆఫ్ ఇరిగేషన్ అండ్ పవర్ కట్ చేయాలనడంలో ప్రభుత్వానికి ఆక్షేపణలేదు దేశంలోని రాజకీయవిధానంలో 60-66% పవర్ మీద, ఇరిగేషన్‌మీద ఖర్చుపెడుతూ స్పెషల్ సర్వీస్ సెక్టారు మీద తక్కువ ఖర్చుపెడుతున్నారనే వాదం ప్లానింగ్ కమీషన్ లెవెల్ నుండి వెడుతున్నది

శ్రీ వి శ్రీకృష్ణ —2 కోట్ల 90 లక్షలు ఒకే మనిషి దగ్గర ఉంది ఇక్కడ 3 కోట్లు తగ్గించారు దాని విషయం ఏమిటి?

శ్రీ ఎ భగవంతరావు —ఎస్టిమేట్స్‌లో ఎలొకేషన్ చేసేటప్పుడు జరిగింది ఎరియర్స్‌కోసం సబ్‌కమిటి వేశామని చెప్పాము సబ్ కమిటి నిర్ణయించిన ప్రకారం కలెక్టు చేయగలము 10 కోట్లు వచ్చిందనుకోండి దానిని రిఎలొకేట్ చేసి సర్వ్ చేయడానికి అవకాశం వుంటుంది దానిని తగ్గించి జరిగే పెంపోను కట్ చేయాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని మనవిచేస్తున్నాను

శ్రీ వి శ్రీకృష్ణ —రిసోర్సెస్ విషయంలో మా సూచనలు అమలుపర్చటానికి అంగీకరించారా?

శ్రీ ఎ భగవంతరావు —రిసోర్సెస్ అంటే మీరు చెప్పిన నేషనలైజేషన్ యాస్పెక్ట్ అనేది It has an important bearing on policy matters Therefore, I have nothing to explain this way or that way నేషనలైజేషన్ పాలసి డెసిషన్ నేను చెప్పేది కాదు పబ్లిక్ ఎంటర్‌ప్రయిసెస్‌లో వున్న నష్టాన్ని పూడ్చడానికి గట్టిగా ప్రయత్నిస్తున్నామని మినవిచేస్తున్నాను కంట్రాక్టర్స్ సిస్టమ్ షుడ్ బి ఎగ్జామిన్డ్ as to what should be done in that matter

Sri A Sreeramulu —The hon Finance Minis er is delightfully vague on almost all the points that have been raised The fundamental aspect has baen as to when the Government is going to complete the major irrigation projects like Nagarjunasagar, Srisailam etc No specific reply is given Secondly, while welcoming the appointment of the 6th Finance Commission, the hon Minister has appreciated the terms of reference Let me tell him that the terms of reference are not wide enough to cover the growing needs of the State The Corporation Tax which is nearly Rs 500 crores is not within the scope Government will have to certainly press that the Corporation tax also should be included

Mr Speaker —You are making new points while the old points are not yet answered

Sri A Sreeramamulu —I had necessarily to point out that the terms of reference to the 6th Finance Commission are not wide enough, because the hon Minister has appreciated them

About the old points, many of us suggested the performance budget There is no reply on that

In regard to the problems and grievances of the employees there has been a commitment by the previous Chief Minister in regard to central rates of house rent and city allowance Our hon Finance Minister has chosen to leave it vague

سری سمیع الرحمن (سیتا رام باغ) - ایک معزز رکن نے کسی مسٹر پر الزام لگایا ہے قیاس مسٹر صاحب کہتے ہیں کہ یہ ایکا جانگی معاملہ ہے - میں یہ معلوم کرنا چاہتا ہوں کہ وہ مسٹر صاحب کون ہیں اور ایکا جانگی معاملہ کیا ہے -

مسٹر اسپیکر - سب کے آخر میں جواب دیجئے -

Sri C V K Rao —I have to point out that the Government is delightfully vague with regard to its employment schemes That he has not elarified He said that they followed the guidelines indicated by the Government of India on different employment and income opportunity schemes For that he cited about the rural Engineering and planning surveys, integrated rural developmental schemes, economic support programmes for weaker sections Special

employment schemes providing opportunities for improvements in skills, etc He said he is allotting Rs 4 crores I said it is very vague How is he going to distribute this amount to this purpose? How is he going to fulfil the programme of relieving the unemployment and under employment, Sir?

శ్రీ కె రంగదాస్ (కొల్లాపూర్) —అధ్యక్షా. ఆర్థికమంత్రిగారు ఈ రకమైన సమాధానం ఇచ్చి దాటవేస్తారనుకొంటే మేము, మీరుకూడా ఇంత శ్రమ తీసుకోవలసిన అవసరం వుండేదికాదు ఆరున్నర రోజులు సభ్యుల మమ అభిప్రాయం చెప్పినతరువాత మంత్రిగారు 15 నిమిషాల్లో ఏదోచ్చో దాటుకుపోయే పరిస్థితి అసంతృప్తికరంగా ఉంది తెలంగాణా విషయాలపై పురుషోత్తమరావుగారు రెచ్చగొట్టే విధానాలు తెస్తున్నారన్నారు వారిమాటలు రెచ్చగొట్టేవిగాలేవు కాని మంత్రిగారి విధానాలు రెచ్చగొట్టేవిగా ఉన్నాయి సర్వీసెస్ విషయంలో ఇంతవరకు ఎలాటి శ్రద్ధ తీసుకోలేదు వాటిని పరిష్కరించలేదు తెలంగాణా సమస్యలు ఉన్నంగా తెలిసిన చొక్కారావుగారిని ఒప్పించగలిగితే మేమంతా ఒప్పుకుంటామని చెబుతున్నాను ప్రభుత్వం గుర్తించిన 92 బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌లో 2 కోట్ల మంది ఉన్నారన్నారు వారిగురించి కనీసం ఇది చేస్తున్నాము, రాలూకాకు ఒ హాస్టల్ ఇస్తున్నామని చెప్పిన పాపాన పోలేదు ఆర్థికమంత్రిగారు వారి సమాధానం సరిబిరకాయముదిరి ఉంది సభ్యులు చెప్పినవిషయాలలో ఇది చేయడానికి వీలుపడదు, ఇది లేదు అని చెబితే బాగుండేదికాని ఏదీచెప్పకుండా దాటివేయడం మంచిదికాదు. కర్ణన్ గురించి అందరూ చెప్పడం జరిగింది దానిగురించి మంత్రిగారు సంతృప్తికరమైన సమాధానం ఇవ్వలేదు ప్రతిసంవత్సరం ఇది చర్చకువస్తున్నా మంత్రులు నిర్లక్ష్యం చేస్తున్నారు మంత్రిగారు యీ విషయాల్లో అశ్రద్ధవహించక చర్యలు తీసుకొంటామని హామీఇవ్వాలని కోరుతున్నాను

శ్రీ యం నాగిరెడ్డి —అధ్యక్షా మంత్రిగారు 72-73 కు అలాట్‌మెంట్ చేసింది అన్నీ పద్దులు మిగిలాయి అన్నారు, ఎందుకు మిగిలాయో చెప్పలేదు మేము బడ్జటులో ఎలక్ట్రిసిటీకి, ఇరిగేషనుకు తగ్గించినప్పటికి సోషల్ జస్టిస్‌కు 8 కోట్లు అన్నారు యీ సంవత్సరం 90 లక్షలు సోషల్ జస్టిస్‌కు ఇచ్చారు షుడ్ గ్రెయిన్స్ విషయంలో ఇంకా 7-8 నెలలకు గాని వంట రాదు ఇప్పుడు కె జి బియ్యము రూ 3 లు అమ్మువచ్చు ఆప్రయిసెస్ ఏలాగ కంట్రోలు చేస్తారో చెప్పలేదు. కొద్దిగా పెరగాయంటారు కొద్దిగా పెరగలేదు ధాన్యం బస్తా రూ 50-60 లు ఉంది మాని విషయంలో ఏమి చెబుతారు?

శ్రీ పి రామిరెడ్డి :—అధ్యక్షా, మంత్రిగారు ఓపెనింగ్ బాలెన్సు క్లోజింగ్ బాలెన్సు గురించి చెప్పారు అది ఎంతవరకు సమంజసమో తెలియదు నేను డెవలప్‌మెంట్ సబ్ కమిటీలో మెంబరును మేము యీ విషయాలు చర్చించి ఒక రిపోర్టు కూడ సబ్‌మిట్ చేశాము అది చదువుతాను

"The Committee is of the opinion that this opening balance has been allocated for the first time between Telangana and Andhra The Government adopted the so called outstanding overdraft of

Rs 4734 29 lakhs as opening balance of the revised estimates for 71-70 and allocated in the ratio of 1 2 in order to show a minus figure t2 Telangana, thus basically altering the budgetary position of this region This clear discrimination was brought to the notice of the Secretary Finance and he was good enough to promise to rectify the figure in the final budget for 1972 73 "

వారు కేరళ, మైసూరు ఎగ్జాంపుల్స్ చెపుతూ వారు కూడా అలాగ చేస్తున్నారన్నారు మనం ఆంధ్రప్రదేశంలో రెండు క్లోజింగ్ బాలెన్సులు లేవు The same closing balance will become opening balance next year క్లోజింగ్ బాలెన్సు ఉండాలి 4,734 39 లక్షలు చూపించారు అది ఓవర్ డ్రాఫ్టు ఓవర్ డ్రాఫ్టు తెలంగాణాకు వేయకూడదు. ఏస్యువల్ ప్రైనాన్షియర్ స్టేటుమెంటులో 4 734 39 అది 1 2 రేషియోలో డివైడు చేశారు రివయిజడ్ ఎస్టిమేటు 72_73 తెలంగాణాకు 1,570 ఆంధ్ర 3,156 26 1 2 రేషియో ఆనడం అన్యాయం ఓవర్ డ్రాఫ్టు తెలంగాణాకు వేయకూడదు క్లోజింగ్ బాలెన్సు ఓపెనింగు బాలెన్సుగా చూపించినప్పుడు 1 2 రేషియో తప్పు అది ఓపెనింగు బాలెన్సుగా ఉండాలి అకౌంటెంటు జనరల్‌గారు ఎకౌంటు ఓపెనింగు బాలెన్సుగాచూపించారు అది క్లియరుగా ఉంటుంది సభ్యులు అడిగారు మల్కీ రూలు హైకోర్టు కొట్టేశారు అది సుప్రిముకోర్టులో ఉంది అన్నారు As far as my knowledge goes, the Government has not preferred any appeal in the Supreme Court అది కూడ మంత్రిగారు చెప్పాలి

Sri P Ramachandera Reddy -During my speech I raised 3 points Firstly, the present system of weaker sections and backward classes is based on caste basis I asked whether the economically poorer people irrespective of caste would also get some benefits as the other backward classes or weaker sections were getting The second point is—nowadays in many of the District Munsiffs, courts in Telangana there is not much work Therefore all the powers vested in the Deputy Collector under any statute must be transferred to civil courts so that matters can be disposed of because there is delay with the Deputy Collector Thirdly, I suggested that rigs should be diverted to places where there were no projects or irrigation facilities, in order to exploit the underground water There is no reply from the Finance Minister on these points

Sri Syed Hasan —It goes without saying that last year we passed through drought conditions This year also, it is almost hopeless, But the arrears are being collected from the peasant by force. Even "Mangala Sutras" are being taken away for this recovery What is the point in that?

శ్రీ పి గోవర్ధనరెడ్డి —అధ్యక్షా, రాష్ట్రములో ఇప్పటికి వర్షాలు లేవు తెలంగాణాలో కొన్ని జిల్లాలలో విత్తనాలు కూడ లేవు చెరువులలో నీరులేదు గడ్డి లేక పశువులు చనిపోతున్నాయి ఆర్థికమంత్రిగారు యీ విషయములో ఏమీ చెప్పలేదు యీ విషయములో రిలీఫ్ వర్క్స్ విషయం మంత్రిగారు చెప్పాలి తెలంగాణా

రిజినల్ కమిటి డెవలప్ సబ్ కమిటి కొన్ని సూచనలు చెప్పారు ఎన్నో సంవత్సరాలనుంచి

శ్రీ ఎ. భగవంతరావు —28-11-71 లో లాస్ట్ రిపోర్టు ఇచ్చారు

Sri P Rami Reddy —One year back we have submitted a report For that also there is no reply from the Government

శ్రీ పి గోవర్ధనరెడ్డి —దానికి రిప్లయి లేదు మూల్కీ రూల్స్ సుప్రిము కోర్టు డిసిషను అని అంటున్నారు ఆ విషయం ఇంకా సెటిల్ కాలేదు దీనిపైన అరాజకం వస్తుంది కాబట్టి యీ విషయం కూడ ఆలోచించాలి

శ్రీ శ్రీనివాసులరెడ్డి —నేను రెండు విషయాలు చెప్పినాను భార్గవ కమిటి రిపోర్టుకు భిన్నంగా ప్రభుత్వం నడవరాదని భగవంతరావుగారు ఆర్థికమంత్రిగారు చొక్కారావుగారు ఇండస్ట్రీస్ మంత్రిగారు అయినప్పటికి భార్గవకమిటి సూత్రాలకు భిన్నంగా వ్యవహరించారు ఆ డిసిషన్సు పేబిలుపయిన పెట్టించాలి భార్గవ కమిటి సూత్రాలకు అనుగుణంగా వ్యవహరించే బాధ్యత ఆంధ్రప్రదేశ ప్రభుత్వానిది రెండవది ముఖ్యమంత్రిగారు లీడరు పత్రికలో వచ్చిన విషయము పయిన రిప్లయి ఇస్తానన్నారు లీడరు పత్రిక పైనాన్సు మంత్రిగారు చదవలేదేమో కోర్టులో బిగామి. అడల్ట్రి కేసులుకూడ ఉన్నాయి యీ రెంటికి సమాధానం చెప్పాలి బాధ్యతగల పదవిలో ఉన్నవారు చట్టాన్ని దిక్కరించకూడదు నేను వ్యక్తిగతంగా ఏమీ డిపేమ్ చేయడము లేదు మంత్రిగారు చట్టానికి వ్యతిరేకముగా నడిచారా లేదా అనేది ఉంది కాబట్టి చట్టానికి విరుద్ధముగా నడవడము యీ సభా గౌరవానికి హుందారనానికి లోపమని మనవి చేస్తున్నాను

Mr Speaker —Let there be no interruption when the Finance Minster is replying

శ్రీ వి సత్యనారాయణ —అధ్యక్ష నైవేలీలో మనకు వాటా లేదని అంటున్నారు అసలు మన ప్రభుత్వం ఏమన్నా సెంట్రల్ గవర్నమెంటుని ఈ నైవేలీ ప్రాజక్టులో ఎలక్ట్రిసిటిని మనకు రావలసినటువంటి వాటా గురించి అడిగిందా? అడిగితే వారు ఏమి సమాధానం చెప్పారు? దానిపై మీరు సాటిస్‌పై అయ్యారా? పర్‌దర్‌గా మీరు పర్‌స్యూ చేస్తారా లేదా అని నేను రెయిజ్ చేశాను దానికి సమాధానం చెప్పలేదు—రెండవది—9 కోట్ల రూపాయలు ఎలక్ట్రిసిటీ, ఇరిగేషను కట్ చేశారు మీరు ఏదో ట్విస్టు అన్నారు ట్విస్టు ప్రకారం అయినా ట్విస్టు కాలేదు వీకర్ సెక్షన్సుకు ట్విస్టు కాలేదు అంత అమౌంటు ఈ రెండు విషయాలు చెప్పాలని కోరుతున్నాను

శ్రీ బి బసప్ప —ఆర్థికమంత్రిగారు ఇదివరలో మాట్లాడినదానిలో రాయలసీమ శాశ్వత జీవనివారణకుగాను ఈ బడ్జెటులో కొంత డబ్బు కేటాయించాలని చెప్పాము దానిని గురించి రిప్లయిలో రాలేదు కాబట్టి దానిని గురించి ఆలోచించాలి తరువాత ఇండియా గవర్నమెంటువారు ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగాన్ని కేటాయించే

వీర్పాటు చేస్తామని ఎన్నోసార్లు చెప్పారు దానిని గురించి ఆర్థికశాఖామంత్రిగారు ఏదైనా ప్రయత్నం చేస్తారా ?

శ్రీ పి సన్యాసిరావు —నాగార్జునసాగరుకు డబ్బు తగ్గించారు అక్కడ ఎవరినీ తీయరుకదా ? ఆ హామీ ఇస్తారా ?

శ్రీ ఎ భగవంతరావు —నా గా ర్జు న సా గ రు ను గురించి మొన్ననే శ్రీ నరసారెడ్డిగారు చెప్పారు మళ్ళీ నేను కమిట్ కావడం ఏమిటి ?

శ్రీ పి సన్యాసిరావు —10 కోట్లు గ్రాంటు ఇవ్వండి

శ్రీ ఎ భగవంతరావు —శ్రీ నరసారెడ్డిగారు ఈ విషయాలను గురించి ఒక స్టేట్‌మెంటు ఇచ్చారు తరువాత రామిరెడ్డిగారు ఈ సర్‌ప్లస్‌ని గురించి చెప్పడం దురదృష్టం నేను డెఫినిట్‌గా ఇది చెప్పాను అది ఎస్టిమేట్సుకు సంబంధించి నంతవరకు మీ ఇంటీరిం రిపోర్టును ఆధారంగా చేసుకొని చూపించే దివిజను మాత్రమే కాని యాక్చువల్‌గా జరిగినటువంటి మొత్తాలకు రిలేట్ అయి ఉండవు అందుచేత దానిని గురించి ఇప్పుడు ఆలోచించవలసిన పని లేదు మొత్తం ఒక చోట చూపించాలి అకౌంటెంటు జనరల్‌గారు ఇచ్చేటటువంటి బాలన్సు అలాగే రిజర్వు బ్యాంకువారు ఇచ్చేటటువంటి మొత్తాలకు సంబంధించినటువంటి బాలన్సు ఒక చోట చూపించడం అనేది సాంప్రదాయంగా వచ్చేటటువంటి పద్ధతి అది స్టేటు గవర్నమెంటు అనుసరిస్తున్నటువంటి పద్ధతి అందుచేత రెండుచోట్ల చూపించ వలసినటువంటి పాయింటు ఏమీ లేదు ఓవర్ డ్రాఫ్టు దివిజను ఎందుకు చేసారు అని అంటే మీరు చెప్పినటువంటి మాట ప్రకారం డిజిజనులో చూపించాము, ఎస్టిమేట్సులో కాని యాక్చువల్‌గా దాని పరిస్థితి ఏమిటి అని తెలిసిన తరువాత అది ఆ రకంగానే ఆడ్జస్టు అవుతుంది ఈ రకంగా చేయవలసిన పనిలేదు తరువాత ఈ మొత్తం భార్గవా కమిటీ రిపోర్టుపైన గవర్నమెంటు ఆఫ్ ఇండియా కూడా ఒప్పు కున్నది మన స్టేటు గవర్నమెంటు కూడా ఒప్పుకున్నది. అనే సంగతి మన కందరికి తెలుసు అందుచేత భార్గవా కమిటీ రిపోర్టుకు భిన్నంగా పోయేటటువంటి ప్రపోజల్సు రీజనల్ కమిటీవారు ప్రపోజు చేస్తున్నారా చేస్తే ఏ రకంగా కాంప్రమైజు చేయడానికి వీలు అవుతుంది గవర్నమెంటు ఆఫ్ ఇండియా వారు ఏమన్నా చేస్తారా అన్న విషయంపై ప్రధాన అంశాలను చర్చించి తీసుకోవలసిన నిర్ణయాలు లోగడ ఉన్నాయి నేను శ్రీ చొక్కారావుగారితో నిర్ణయించి చేసిన స్వంత నిర్ణయాలు ఏమీ లేవని నేను శ్రీనివాసుల్ రెడ్డి గారికి చెప్పదలచాను

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి —రీజనల్ కమిటీ భార్గవా కమిటీ రిపోర్టును క్వశ్చన్ చేయడానికి వీలులేదు

Sri P Govardhana Reddy —A P Regional Committee has not aceepted the Bhargava Committee Report It never accepted Bhargava Committee

శ్రీ ఎ భగవంతరావు —ఒక వైపునుంచి రీజనల్ కమిటీ క్వశ్చన్ చేయడానికి వీలులేదని ఒక వాదన రెండోవైపునుంచి రీజనల్ కమిటీకి క్వశ్చన్ చెయడానికి అధికారం ఉందని ఒక వాదన ఇక్కడ తీవ్రంగా చేసుకొనడంవల్ల లాభంలేదు ఇది తిరిగి ఇప్పుడు చీఫ్ మినిస్టరుగారు అందరు కలసి విచారించి దానికి పర్యవసానం తీసుకొని రావలసిన ఆలోచన ఉంది కాబట్టి తొందరపడి ఏదో మాటలు చెప్పుకొనడం మంచిదికాదు తరువాత ముల్కీ విషయాలను గురించి ఇదివరకే చెప్పాను

శ్రీమతి జె ఈశ్వరీబాయి —ఈ ముల్కీ రూల్సును హైకోర్టు కొట్టివేసింది ఆ విషయములో సుప్రీంకోర్టుకు పోయారు కాని ఇక్కడ స్టూడెంట్సు విషయంలో స్కూల్లలోను, కాలేజీలలోను వారికి ఫస్టు ప్రిఫరెన్సు ఇవ్వాలి ఆది కూడా హైకోర్టు కొట్టివేసింది మీరు ముల్కీ విషయంలో ఏమి ఆలోచిస్తున్నారు ? ఇంత తెలియకుండా మీరు జవాబులు ఇస్తే చాలా విచిత్రంగా కనిపిస్తుంది.

శ్రీ ఎ భగవంతరావు —ఆది మీరు ఇప్పుడు చెబితే నాకు ఏమి తెలుస్తుంది?

Mr Speaker —The House now stands adjourned till 8-30 a m on the 3rd July 1972

(The House then adjourned till Half-past-eight of the clock on Monday, the 3rd July, 1972

———